


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం, 17 ఫిబ్రవరి 2026

పేజీలు 17


## శివనామ స్మరణలతో మారుమ్రోగిన లేపాక్షి..

హర హర మహాదేవ శంభో శంకర అంటూ సాగిన రథం..





**లేపాక్షి మేజర్ న్యూస్ :** లేపాక్షి లో హర హర శంభో శంకర అంటూ భక్తులు శివ నామ స్మరణ మధ్యన శివపార్వతుల బ్రహ్మ రథోత్సవం ముందుకు సాగింది. వీరభద్ర ఆలయం లో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో ఆగామికులు సునీల్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉపవాస దీక్షతో బ్రాహ్మణులు శివపార్వతుల విగ్రహాలులను ఊరేగింపు గా ఆలయం నుండి బ్రహ్మరథం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను బ్రహ్మరథం పై ఉంచారు. ప్రత్యేక పూజలు అనంతరం బ్రహ్మరథం హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తజనుల, నినాదాల మధ్యన ముందుకు సాగింది.

04



## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం ప్రజల అవసరాల నిమిత్తం రూ.10 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఇటీవల రాయదుర్గం పట్టణంలో నిర్మిస్తున్న సిసి రోడ్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పట్టణంలో చేపట్టిన పనులపట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. "ఇదివరలో రోడ్డు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళమని, మీరు వచ్చిన తర్వాతే ఈ రోడ్లన్నీ బాగుపడుతున్నాయని" ప్రజలంటుంటే చాలా ఆనందంగా ఉందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం వల్లే పల్లెలు, పట్టణాల్లో అభివృద్ధి జోరందుకుంటుందని ఈ పనులతో మరోసారి నిరూపితమవుతోందన్నారు. మున్సిపాలిటీకి వచ్చే సాధారణంగా నిధులతో పాటు వివిధ మార్గాల్లో అదనపు నిధులను తీసుకువచ్చి పట్టణ ప్రజల అవసరాలకు వినియోగిస్తున్నామన్నారు. కనేకల్లు నుంచి రాయదుర్గం వరకు ఉన్న ప్రధాన తాగునీరు పైప్ లైన్ మరమ్మత్తు పనులు, మోటార్ల కొనుగోలుకు రూ.40లక్షలు మంజూరు చేశామన్నారు. మరో రూ.30లక్షల విలువైన పైప్లైన్ పనులు కూడా పట్టణంలో చేపట్టినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి

మిగతా 3లో



జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి

## తిమ్మప్ప సేవలు ప్రశంసనీయం

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- ఐ అండ్ పిఆర్ జెడిగా పదోన్నతి పై వెలుతున్న తిమ్మప్పకు జిల్లా అధికార యంత్రాంగం ఘన సన్మానం

అనంతపురము, మేజర్ న్యూస్ : జిల్లా సైనిక్ సంక్షేమ అధికారిగా పనిచేసిన తిమ్మప్ప మాజీ సైనికులు, సర్వింగ్ సోల్జర్స్ , వారి కుటుంబ సభ్యులకు చేసిన సేవలు ఎంతో గొప్పవని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం లోని విసి హాల్‌లో జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప తన పదవీ కాలం పూర్తి చేసుకుని సొంత ఐ అండ్ పీ ఆర్ శాఖలో త్వరలో జెడి ప్రమోషన్ ఉన్నందున హెడ్ క్వార్టర్స్ విజయవాడకు తిరిగి వెళుతున్న సందర్భంగా జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి తిమ్మప్పకు జిల్లా అధికారుల సంక్షేమ సంఘం తరపున

మిగతా 4లో



పరిటాల శ్రీరామ్ చొరవతో

## ప్రశాంతంగా కాటకోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

10రోజులుగా శ్రమించి అందర్నీ ఏకతాటిపైకి తెచ్చిన శ్రీరామ్

చాలా ఏళ్ల తర్వాత సాంప్రదాయ పద్ధతిలో ఐక్యంగా ఉత్సవాలు

అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్న శ్రీరామ్

అన్ని గ్రామాల పెద్దలకు, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన శ్రీరామ్



02



## యువతలో క్రీడా చైతన్యం పెంపొందించాలి..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: యువతలో క్రీడా చైతన్యం పెంపొందించాలని, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. రాష్ట్ర మరియు జిల్లాస్థాయి శాప్ లీగ్ పోటీలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. క్రీడలను గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి తీసుకువెళ్లడం, యువతలో చైతన్యం పెంపొందించాలన్నారు. 31 క్రీడ విభాగాలలో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించబడుతున్నాయని, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, చెస్, క్రికెట్, ఫుట్ బాల్, హాకీ, కబడ్డీ, కోకో, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, స్విమ్మింగ్, టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్ తదితర క్రీడలు ఇందులో ఉన్నాయన్నారు. జిల్లాలోని యువ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటాలన్నారు. ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, జిల్లాలోని అర్హత కలిగిన క్రీడాకారులు వెబ్సైట్ ద్వారా https://sports.ap.gov.in ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐదవ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ విజయకుమార్, ఎక్సైజ్ శాఖ అధికారి గోవిందు నాయక్, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం ఆఫీసర్ సునీల్ కుమార్, జిల్లా క్రీడ అభివృద్ధి అధికారి కిషోర్ పాల్గొన్నారు.

## వేసవిలో రైళ్ల నిర్వహణపై ముందస్తు జాగ్రత్తలు.
### -రైల్వేజోన్ లకు బోర్డు ఆదేశం..

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రానున్న వేసవి కాలంలో రైళ్ల నిర్వహణలో రైల్వే పరిసరాల్లో అప్రమత్తంగా ఉంటూ రైలు ప్రమాదాలు సంభవించకుండ జాగ్రత్తలు తీసుకోవాలని రైల్వే బోర్డు ఆదేశించింది. రైల్వే పవర్ కార్లలో అమర్చిన ఫైర్ డిటెక్షన్, సప్రెషన్ సిస్టమ్ (ఎఫ్ డి ఎస్ ఎస్ ) సమర్థవంతమైన పనితీరును నిర్ధారించేందుకు ప్రత్యేక ప్రోఫార్మాను రూపొందించబడింది. ఈ మేరకు సంబంధిత విభాగాలు అనుసరించాల్సిన విధివిధానాలను స్పష్టంగా పేర్కొన్నారు.పవర్ కార్లలో ఎఫ్‌డీఎస్ఎస్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుందో లేదో పర్యవేక్షించేందుకు ఈ ప్రోఫార్మా ఉపయోగపడనుందని రైల్వే వర్గాలు తెలిపాయి. అగ్నిప్రమాదాల నివారణలో భాగంగా ఫైర్ డిటెక్షన్, అలారం, సప్రెషన్ వ్యవస్థల తనిఖీలు, నిర్వహణ, నమోదు ప్రక్రియలను ఇందులో ఉంటాయి.నిర్ణీత ఫార్మాట్ ప్రకారం సంబంధిత రైల్వే అధికారులు వివరాలు ఈఫార్మెట్ లో నమోదు చేయాలి. పవర్ కార్ల భద్రతను బలోపేతం చేయడం, అగ్నిప్రమాదాలను నివారించడం ఈ ప్రోఫార్మా యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా వెల్లడించారు. రైల్వే భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి ఈ చర్య దోహదపడుతుందని అధికార వర్గాలు తెలిపాయి.

## నేడు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం సబ్ డివిజన్ పరిధిలో మంగళవారం జరగబోయే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. కుందుర్పి, ఎనుముల దొడ్డి, కంబదూరు, నూతిమడుగు, బ్రహ్మసముద్రం, సెట్టూరు ముద్దినాయనపల్లి, ఒంటిమిది అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, ఇందిరమ్మ కాలనీ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కేజీబీవీ మరియు అంగన్వాడి సెంటర్లలో ఉన్న 48,516 మంది 19 ఏళ్ల లోపు పిల్లలకు, చదువు ఆపేసిన పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడానికి వైద్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది ఉపాధ్యాయులు అందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మధ్యాహ్నం భోజన కార్యక్రమం అయిపోయిన తర్వాత ఈ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నగరపాలక సంస్థలో అవినీతి అన్న మాట వినిపించకూడదు

**నూతన కమిషనర్ జశ్వంత్ రావు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన**

**ఎమ్మెల్యే దగ్గుపాటితో కమిషనర్ మర్యాదపూర్వక భేటీ**

**పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశం**



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం నగర పాలక సంస్థలో అవినీతి అన్న మాట వినిపించకుండా పని చేయాలని నూతన కమిషనర్ జశ్వంత్ రావుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఇటీవల కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జశ్వంత్ రావు ఎమ్మెల్యే దగ్గుపాటితో ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నగరంలో ప్రజా సమస్యలపై చర్చించారు. టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాల మీద ప్రత్యేకంగా ప్రస్తావించారు. నగరంలోని శివారు కాలనీలతో సహా అన్ని చోట్లా పారిశుద్ధ్యంపై మెరుగైన సేవలందించాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలన్నారు. సిబ్బంది పని తీరు మీద ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. నగరపాలక సంస్థలోని ఏ విభాగంలో కూడా అవినీతి అన్న ఆరోపణలు కూడా ఉండకూడదన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ఎక్కడా రాజీ పడవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు.

## ఘనంగా శివపార్వతుల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



పుట్లూరు, మేజర్ న్యూస్: శింగనమల మండలం చిన్నజలాపురం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా సోమవారం గ్రామంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు ఘనంగా నిర్వహించినట్లు దోన రామేశ్వర స్వామి ఆలయ అర్చకులు సుబ్బరంగాయ్య స్వామి తెలియజేశారు.వారి ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. గ్రామ ప్రజలు ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ప్రతి శివరాత్రి రోజున శ్రీ దోన రామేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు,కుంకుమ అర్చన,రుద్రాభిషేకంతో పాటు ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.పర్వదినం మరుసటి రోజు స్వాములోరి ఊరేగింపు కార్యక్రమంతో పూజలు పూర్తి చేస్తామని తెలియజేశారు.





## మండలంలో ఘనంగా
# మహాశివరాత్రి వేడుకలు

**- ప్రత్యేకఅలంకరణలో వీరభద్రుడు - మారుమోగిన శివనామం.**

కుందుర్పి(మేజర్ న్యూస్) : మండల వ్యాపితంగా ఆదివారం మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వీరభద్ర స్వామి,పలుశివాలయాలతో పాటు తూముకుంట లోని హరిహరేశ్వర దేవాలయం, బెస్తరపల్లిలోని శివాలయం అన్ని గ్రామాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ప్రతి సంవత్సరం అనేకమంది కర్ణాటక భక్తుల చేత అంగరంగ వైభవంగా, రంగురంగుల పూలతో ప్రత్యేక అలంకరణలో ప్రత్యేకపూ జలు నిర్వహించే వీరభద్ర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.భక్తి,సౌర్యం,చరిత్ర కల గలిపిన దివ్యక్షేత్రమైన వీరభద్రస్వామి ఆలయం స్థానికభక్తుల ఆధ్యాత్మికత ఆరాధన కేంద్రబిందువుగా నిలిచింది. శైవ సాంప్రదాయం లో అత్యంత ఉగ్రరూపమైన దేవుడిగా పూజింపబడే వీరభద్ర స్వామి ఇక్కడ ప్రజల కష్టాలను నివారించే క్షేత్రపాలకుడిగా విశ్వసించ బడుతున్నారు.వీరభద్రుడు, పరమేశ్వరుడి కోపాగ్నిలో ఉంచి అవతరించిన శౌర్య రూపం,దక్షయజ్ఞం సమయం లో శివుని అవమానించడం తో,ఆకోపం నుంచి వీరభద్రు డు అవతరించి యజ్ఞాన్ని ధ్వంసంచేశాడని పురాణాలు చెబుతాయి. అందుకే వీరభద్రుడు ధర్మరక్షకుడు, దుష్టశిక్షకుడిగా భావించబ డతాడు.ఈఆలయంలో వీరభద్రుడు భక్తులకు ఉగ్రరూపంలో దర్శనం ఇస్తాడు. ఈసందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలతో పాటు తీర్థ ప్రసాదాలు అందించారు. శివరాత్రిని పురస్కరించుకొని ఆలయాలను విద్యుత్ దీపాల తో మిరుమిట్లు కొలిపేలా అలంకరించారు.వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి ఆశీసులు పొందారు.



## పరిటాల శ్రీరామ్ చొరవతో ప్రశాంతంగా
## కాటకోటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

తాడిమర్రి మేజర్ న్యూస్ :- గత కొన్నేళ్లుగా వివాదాలు, ఉద్రిక్తతలకు కేంద్రంగా మారిన చిల్లవారిపల్లి కాటకోటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు.. ఈసారి ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ చొరవతో ప్రశాంత వాతావరణంలో జరిగాయి. తాడిమర్రి మండలం చిల్లవారిపల్లి సమీపంలో శ్రీ కాటకోటేశ్వరస్వామి క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. రెండు రోజుల పాటు కొన్ని గ్రామాల ప్రజలు, పలు సామాజిక వర్గాల వారు సాంప్రదాయ పద్ధతిలో ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. అయితే గత కొన్నేళ్లుగా ఉత్సవాల నిర్వహణలో విభేదాలు వచ్చాయి. దీంతో కొన్ని గ్రామల మధ్య, సామాజిక వర్గాల మధ్య వైషమ్యాలు ఏర్పడి. చాలా సార్లు ఘర్షణలు జరిగి.. ఉద్రిక్త పరిస్థితులు కనిపించేవి. ఈ పరిస్థితిని గమనించిన పరిటాల శ్రీరామ్ గత ఏడాదిలోనే అందర్నీ ఏకతాటి పైకి తెచ్చే ప్రయత్నం చేశారు. ఈసారి వేడుకలకు 10రోజుల ముందు నుంచే శ్రీరామ్ స్వయంగా రంగంలోకి దిగి.. అభ్యంతరాలు చెబుతున్న వారితో మాట్లాడారు. గ్రామాల పెద్దల్ని, ఆలయ పూజార్లందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చారు. దీనికి తోడు డీఎస్పీ హేమంత్ కుమార్ కూడా ప్రత్యేకంగా దృష్టి సారించి ఈ విషయంలో చొరవ చూపారు. దీంతో రెండు రోజుల పాటు నిర్వహించిన వేడుకలు ప్రశాంతంగా ముగిసాయి. ఆదివారం చిల్లవారిపల్లి నుంచి స్వామివారి ఆభరణాలను గుర్రాలపై, ఎలవగంపలో ఉంచి కాటకోటేశ్వర క్షేత్రానికి బయలు దేరి సోమవారం తెల్లవారు జామునకు కాటకోటేశ్వర క్షేత్రానికి చేరుకున్నాయి. అనంతరం మధ్యాహ్నం స్వామి వారి గుర్రములతో భక్తుల అగ్నిగుండ ప్రవేశం ఘనంగా జరిగింది. ఈవేడుకల్ని తిలకించడానికి శ్రీసత్యసాయి, అనంతపురం, కడప జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఉత్సవాల వివాదాల నేపథ్యంలో ఎస్పీ సతీశ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో సాంప్రదాయబద్ధంగా అందరూ ఐక్యంగా ఉత్సవాలు నిర్వహించుకునే వారన్నారు. అయితే దురదృష్టవశాత్తు కొన్ని విభేదాలు రావడంతో అనుకోని సంఘటనలు జరిగాయన్నారు. ఈసారి ఇలాంటి వాటికి తావివ్వకూడదని పెద్దలందరితోను మాట్లాడామన్నారు. అందరూ ఐక్యంగా ఉత్సవాల నిర్వహణకు ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీరామ్ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఇందులో పోలీస్ శాఖ వారు సుమారు వారం రోజులుగా ఇక్కడే ఉండి.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చేశారన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, డీఎస్పీ హేమంత్ కుమార్ కి గ్రామస్తులందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుంచి చిల్లవారిపల్లి కాట కోటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా, ఒక ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతాయని శ్రీరామ్ ఆశాభావం వ్యక్తం చేశారు

## కూటమి ప్రభుత్వం అంటేనే అభివృద్ధి, సంక్షేమం


**అభివృద్ధి, సంక్షేమం గురించి మీరా మాట్లాడేది... వైఎస్ఆర్సిపి పార్టీని ప్రశ్నించిన టిడిపి నాయకులు**

**2029లో బూదిగుమ్మ బ్రిడ్జి నిర్మించి ఓట్లు అడగడానికి వస్తాం**




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప స్థానిక టిడిపి కార్యాలయం నందు టిడిపి నాయకులు కన్వీనర్ సునీల్, జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, సర్పంచ్ రామ్మోహన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రూ.3,23,000కోట్లతో బడ్జెట్ పెడితే రాష్ట్ర ప్రజలు, ఆర్థిక వేత్తలంతా ఆశ్చర్య పోతుంటే, ఉరవకొండ నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి విశ్వేశ్వర రెడ్డి విమర్శించడం తగునా, మంత్రిని విమర్శించే స్థాయి నీది కాదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఒక లోనైనా ఇచ్చారా, మంత్రి మహిళలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్లో అత్యధికంగా మహిళలకు పెద్ద పీట వేశారన్నారు అన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉరవకొండ గ్రామానికి మంచినీటికి సౌకర్యం కల్పించాడన్నారు. అలాగే 2014 నుంచి 19 వరకు అన్ని చెరువులకు నీళ్లు అందించాడన్నాడు. మీ ప్రభుత్వంలో చెరువులకు నీళ్లు ఎక్కడ మీకు పని లేక మంత్రిని విమర్శిస్తున్నారు. మీ ప్రభుత్వంలో గత ఐదు సంవత్సరాల్లో డ్రిప్ ఇచ్చారా, ఒక మట్టి గంప తొవ్వేరా, సిమెంట్ రోడ్లు వేసారా అని ప్రశ్నించారు. ఎన్నికలలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే నాలుగు సార్లు ఓడిపోయారు, స్థానిక సంస్థల్లో మీ కార్యకర్తలే కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం చూస్తూ, మేము స్థానిక ఎన్నికల్లో గెలుస్తామని మాట్లాడుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక అర్హత ఉన్నరైతులకు డ్రిప్ ఇవ్వడం జరిగిందని, రోడ్లు నిర్మాణం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేశవ్ చేసిన పనులు చాలా ఉన్నాయని, కానీ మీరు నియోజవర్గానికి చేసిన పని ఒక్కటైన ఉందా అని అన్నారు. మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జలసాధన కమిటీ అని కార్యక్రమం చేపట్టారు, ప్రభుత్వం వచ్చిన తర్వాత దానికి అతిగతి లేకుండా పోయిందన్నారు. మీరు ఒక ఎకరానికి నీళ్లు కూడా ఇవ్వలేదు అన్నారు. 50 వేల ఎకరాలకు డ్రిప్పు ఉన్న కూడా పంపిణీ చేయలేదన్నారు, కేశవ్ వ్యక్తిగతంగా 10,000 మందికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిచ్చాడన్నారు, నియోజవర్గానికి సోలార్ తెచ్చాడని, రాష్ట్రంలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందిస్తున్నాడని, అలాగే 2029 లోపల బూధిగుమ్మ బ్రిడ్జి నిర్మించి, ఆ బ్రిడ్జి పైన వచ్చి ఓటు అడగడం జరుగుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ మంజునాథ దేవాలయంలో మాస శివరాత్రి పూజలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలో స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో ప్రతి నెల మాస శివరాత్రి కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా సోమవారం మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. మాసశివరాత్రి సందర్భంగా శ్రీ మంజునాథ స్వామి మూల విరాట్ కు ఉదయం నుంచి అభిషేకాలు, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారికి మంగళహారతి నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదము అందించారు. అలాగే సాయంత్రం స్వామివారికి, అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి, పూజా కార్యక్రమంల అనంతరం వచ్చిన భక్తులకు దాతలు శ్రీమతి రామలక్ష్మి, కుమ్మర పెద్ద ఈశ్వరప్ప అన్నదానము కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి భజన కార్యక్రమాలు నిర్వహించారు.

# తరిమెలలో వికలాంగురాలిపై దాడి!!

**స్పందించిన జిల్లా ఎస్పీ జగదీష్!!**
**నిర్లక్ష్యంపై ఎస్సైకి గట్టి హెచ్చరిక!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా, తరిమెల గ్రామంలో మానవత్వాన్ని కలిచివేసే ఘటన చోటు చేసుకుంది. ఇంటి వద్ద స్థల వివాదం కారణంగా నల్లమ్మ అనే వికలాంగురాలిపై స్థానికులు తీవ్రస్థాయిలో దాడి చేయడం సంచలనం కలిగించింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన నల్లమ్మ అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 15 రోజుల పాటు చికిత్స పొందాల్సి వచ్చింది. ఆరోగ్యం కొంతమేర మెరుగుపడినప్పటికీ, గ్రామానికి వెళ్లేందుకు అనుకూల పరిస్థితులు లేకపోవడంతో నల్లమ్మ తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు. ఈ ఘటనపై పలుమార్లు పోలీసులను ఆశ్రయించినా సరైన స్పందన లేకపోవడం ఆమెను మరింత ఆవేదనకు గురి చేసింది. ఈ నేపథ్యంలో నల్లమ్మ నేడు జిల్లా ఎస్పీ జగదీష్, ను కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. బాధితురాలి వాంగ్మూలం విన్న జిల్లా ఎస్పీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ కేసులో నిర్లక్ష్యం వహించిన సింగనమల్ల ఎస్సై విజయ్ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లమ్మపై దాడి చేసిన నిందితులపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టులు చేయాలని, లేదంటే వీఆర్‌కు పంపిస్తానని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో వెంటనే స్పందించిన ఎస్సై విజయ్ కుమార్, తరిమెల గ్రామంలో జరిగిన ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా నల్లమ్మను గ్రామానికి వెళ్లకుండా అడ్డుకుంటున్న వారిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. నల్లమ్మకు పూర్తి న్యాయం చేస్తానని



భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ, "ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ కార్యక్రమంలో వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాల్సిందే. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనలో బాధితురాలు నల్లమ్మకు వికలాంగుల సంఘం నాయకులు హరి మద్దతు ప్రకటిస్తూ, ఆమెకు న్యాయం జరిగే వరకు బాధితురాలి పక్షాన నిలుస్తామని తెలిపారు. బాధితురాలి గోడు విన్న జిల్లా ఎస్పీ తక్షణ స్పందనపై ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## వైద్య చికిత్స కోసం పాస్టర్ కు ఆర్థిక సాయం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరం లోని సవేరా ఆస్పత్రిలో చికిత్స పొంది.. విశ్రాంతి తీసుకుంటున్న గోరంట్ల మండల పాస్టర్ దినకర్ ను జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా దినకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం పాస్టర్ దినకర్ కు రూ.11 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సాయం అందించిన పాస్టర్స్ అసోసియేషన్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పి. మార్క్ , సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే, ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. శాంత వర్ధన్ , డాక్టర్ విజయ్ కుమారి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

▸▸ మొదటి పేజీ తరువాయి

నుంచి రాయదుర్గం పట్టణ ప్రజల అవసరాల కోసం రూ.పది కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అందులో ఇదివరకే 80 శాతం పనులు పూర్తి చేశామన్నారు. మరో మూడు కోట్ల విలువైన పనులు త్వరలో ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ టశీకశాల హనుమంతు, దబ్బిడి శివ, పద్మశాలి డైరెక్టర్ పురుషోత్తం, బూదూరు తిప్పేస్వమి, గాజుల వెంకటేశు లు, కడ్డిపూడి మహబూబ్ బాషా, ఎల్లప్ప, రావుత్ రాజశేఖర్, కెడిమి తిప్పేస్వ మి, వేణు, వై. వెంకటేశులు, జీలాన్, ఇనాయత్,తదితరులు పాల్గొన్నారు.





# మహాశివరాత్రి సందర్భముగా రాతిదూలం లాగడు పోటీలు..

**గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన కూడేరు సి ఐ రాజు**

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిధిలోని మరుట్ల మూడవ కాలనీ యందు మహాశివరాత్రి పండుగ సందర్భంగా శ్రీ చిదంబర స్వామి రథోత్సవం సందర్భముగా సోమవారం రాతిదూలం లాగుడా పోటీలు అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు జరిపారు, రాతి దూలం లాగుడు పోటీలు చూడడానికి మండల వ్యాప్తంగా ప్రజలు భారీగా తరలివచ్చారు, గెలుపొందిన వృషభలకు సిఐ రాజు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నగదు బహుమతులు అందజేశారు. మొదటి నగదు బహుమతి 40 వేల రూపాయలు తోపుదుర్తి బోయ చెన్నప్ప ,2వ నగదు బహుమతి మద్దెల చెరువు కొండయ్య,30000, 3వ నగదు బహుమతి బళ్లారి జిల్లా వీరేష్,20000, నాలుగవ బహుమతి షారుక్ ఖాన్ గార్లదిన్నె నగదు10000, ఐదవ బహుమతి సనప నాగరాజు 5000 రూపాయలు నగుదును గెలుపొందిన వృషబాలు యాజమాన్యులకు నగదు బహుమతిని అందజేశారు. శ్రీ చిదంబర స్వామి రథోత్సవ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం దాకా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు ఏర్పాటు చేయడం జరిగింది. గెలుపొందిన వృషబాల యాజమాన్యాలు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ కు పయ్యావుల శ్రీనివాసులకు గ్రామ ప్రజలకు సిఐ రాజు గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూడేరు పోలీస్ స్టేషన్స్ సిబ్బంది. మరుట్ల మూడవ కాలనీ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు



**పుట్లూరు, మేజర్ న్యూస్:** శింగనమల ఐసిడియస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు,సహాయకులు ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మంగళవారం శింగనమల ఐసిడియస్ కార్యాలయంలో ఇంటర్వ్యూ లెటర్ తీసుకోవాలని సీడీపీఓ చల్లా లలిత తెలియజేశారు. వారికి ఈనెల19 వ తేదీన అనంతపురం ఆర్డీఓ ఆఫీసు నందు ఉదయం 10గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలియజేశారు. ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థులు వారి ఓరిజనల్ సర్టిఫకెట్స్ ,టెన్త్ క్లాస్ సర్టిఫికెట్స్, టిసి,కులం, ఆదాయ దృవీకరణ సర్టిఫికెట్స్ ,ఆధార్ ,రేషన్ కార్డ్స్ , ఇంటర్వ్యూ లెటర్ తప్పనిసరిగా తీసుక రావాలని తెలియజేశారు.

## వైభవంగా ఆమిద్యాల రామలింగేశ్వర స్వామి రథోత్సవం

**హాజరైన ఉరవకొండ గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వామి, పాల్తూరు మఠం కళ్ళిహోల చిన్న వీర శివాచార్య**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం సోమవారం వైభవంగా, భక్తిశ్రద్ధలతో, వేడుకగా నేత్రానంద భరితంగా సాగింది. సాయంత్రం దేవదాయ ధర్మదాయ శాఖ సమూహ ఆలయ కార్యనిర్వహణ అధికారి కె విజయ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ పెద్దల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు రామప్ప శ్రీ పార్వతి పరమేశ్వరుల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి మహారథం వద్దకు చేర్చారు. అక్కడ రథం వద్ద ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఉరవకొండ గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరి బసవ రాజేంద్ర స్వాములు,కళ్ళిహోల మఠం పీఠాధిపతులు పాల్తూరు చెన్న వీర శివాచార్య చేతులమీదుగా శ్రీ పార్వతి పరమేశ్వరుల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మహారథంపై కొలువు దీర్చారు. తదుపరి వందలాదిమంది భక్తజన సందోహం నడుమ శ్రీ రామలింగేశ్వర స్వామి రథాన్ని ఆలయము నుంచి పురవీధుల వెంబడి బస్టాండ్ వరకు లాగి తిరిగి యధా స్థానానికి చేర్చారు. భక్తులు రథం పైకి అరటి పళ్ళు విసిరి తమ మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవం వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణం రాత్రి రంగురంగుల విద్యుత్తు దీపాలతో నూతన శోభను సంతరించుకుంది. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరి శ్రీ రామలింగేశ్వర స్వామి మూలమూర్తికి విశేష పూజలు నిర్వహించారు. అంతకు మునుపు ఉదయాన్నే ఆనవాయితీగా మడుగుచేరు లాగారు. ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది ఆదేశాల మేరకు ఎస్సై జనార్దన్ నాయుడు పర్యవేక్షణలో పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినం

**వైభవంగా శివపార్వతుల కళ్యాణం**



**ఆయా శివాలయాల ప్రాంగణాలలో అన్నదానం నిర్వహించిన భక్తులు**

**యాడికి, మేజర్ న్యూస్ :** మండలంలోని యాడికి రాయల చెరువు నిట్టూరు ఉప్పలపాడు చందన తదితర గ్రామాలలో భక్తులు శివరాత్రి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యాడికి కొండమీద వెలసిన భోగ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు తండోపతండాలుగా వచ్చి తమ మొక్కలను తీర్చుకున్నారు. కోన రామలింగేశ్వర స్వామి తిరుణాల అత్యంత వైభవంగా నిర్వాహకులు నిర్వహించారు. రాయల చెరువు గ్రామం వేదవతి ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ నాగేంద్ర వందలాదిగా తరలివచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహించారు. స్వామివారి కల్యాణ అనంతరం ఉత్సవ మూర్తులను రథంపై ఊరేగించారు. చందన కొండమీద వెలసిన రామప్ప ఆలయం నందు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి మొక్కులను తీర్చుకున్నారు. రాయల చెరువు గ్రామం ఉమా గౌరీ శంకర ఆలయం నందు భక్తులు వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. అంతేకాకుండా మండలంలోని భక్తులు శివరాత్రి పర్వదిన వ్రతాన్ని పాటిస్తూ స్వామివారి ఆధ్యాత్మిక గీతాలు ఆలపిస్తూ, వివిధ భక్తి పాటలను పాడుతూ, స్తుతిస్తూ జాగారణ చేసి తమ భక్తి తత్పరతను చాటారు. మండల వ్యాప్తంగా ఉన్న ఆయా శివాలయాల ప్రాంగణాలు శివ శివ శంకర శంభో హర హర అంటూ భక్తుల శివుని నామ స్మరణతో హోరెత్తిపోయింది.

## అనువైన స్థలంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నిత్యము రద్దీగా ఉండే రామనగర్ లో నున్న జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అనువైన ప్రదేశానికి తక్షణమే మార్చాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్లో డిఆర్ఓ మలోలాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.పద్మావతి మాట్లాడుతూ రామనగర్ లో ఇరుకైన ప్రదేశంలో జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము అద్దె భవనంలో సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారని, ఐతే ప్రతిదినము వందల, వేల సంఖ్యలో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి జిల్లా నలుమూలల నుండి వచ్చే వారి సంఖ్య అధికంగానే పెరిగిన విషయం అధికారులకు తెలిసిందే కార్యాలయ పని గంటల సమయంలో కిటికీటిలాడుతూ ఆ ప్రదేశమంతా మనుషులు తిరగాడ లేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కార్యాలయంలో అతి చిన్నది కావడంతో కేవలం 30 మంది మాత్రమే వుండే అవకాశం ఉంది కనుక అధికారులు ఇప్పటికైనా గుర్తించి కార్యాలయాన్ని ప్రజలకు అసౌకర్యం కలుగకుండా అనువైన చోటుకు మార్చాలని పద్మావతి ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.లేకుంటే ఉద్యమాన్ని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాదు,గౌరవ అధ్యక్షులు కమ్మక్క, యశోదమ్మ, లక్ష్మీదేవి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యన్నప్ప తాతదేవాలయంలో ప్రత్యేక పూజలు

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం గోవిందా్వాడ గ్రామంలో వెలిసిన యన్నప్ప తాత ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గంగ నీరు తీసుకోరావడం, రుద్రాభిషే కము మహా మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. మంగళవారం రథోత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## వైభవంగా శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్ద ముష్టూర్ గ్రామంలో వెలసిన అతి పురాతన శ్రీ సిద్దేశ్వర స్వామి వారి రథోత్సవం మాఘ బహుళ చతుర్థి సోమవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవదాయ ధర్మదాయ శాఖ సమూహ ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల కృష్ణయ్య ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ నెట్టెం సరస్వతి, గ్రామ పెద్దల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు కరణం రామ్మూర్తి ఉదయం శ్రీ పార్వతి సమేత సిద్దేశ్వర స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి రథంపై ఉంచి ప్రత్యేక పూజలు ఆచరించారు. అనంతరం ఆనవాయితీ ప్రకారం శాస్త్రోక్తంగా ఆలయ ప్రాంగణం వద్ద మడుగుతేరు లాగారు. తదుపరి సాయంత్రం ఐదు గంటలకు బలిహరణం సమర్పించి, నిర్దేశిత సమయానికి భక్తజన సందోహం నడుమ శ్రీ సిద్దేశ్వర స్వామి రథాన్ని ఆలయము చుట్టూ లాగి, తిరిగి ఆలయ ప్రాంగణం వద్ద యధా స్థానానికి చేర్చారు. పెద్ద ఎత్తున భక్తజనం రథం పైకి అరటి పండ్లు విసిరి తమ మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవ వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణం రెండు రోజులపాటు రాత్రి రంగురంగుల విద్యుత్ దీపాలతో నూతన శోభను సంతరించుకుంది. రథోత్సవం సందర్భంగా ఉదయం నుంచి రాతి వరకు వందలాదిగా భక్తులు ఆలయ సన్నిధికి చేరి శ్రీ సిద్దేశ్వర స్వామి వారికి విశిష్ట పూజలు జరిపారు. మహాశివరాత్రి ని పురస్కరించుకుని బుధవారం రాత్రి శ్రీ పార్వతి సిద్దేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు. ఉరవకొండ సిఐ మహానంది ఆదేశాల మేరకు ఎస్సై జనార్ధన్ నాయుడు పర్యవేక్షణలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెద్ద ముష్టూర్ నెట్టెం ప్రసాద్, నెట్టెం సుభాష్ చంద్రబోస్, జయచంద్ర, రామకృష్ణ, గోపాల్, గుండ్రాయప్ప, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగు నివారణకు మందులు పంపిణీ



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం ఉద్దేహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జాతీయ నులిపురుగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. డెమో ద్వారా చేతులు శుభ్రపరుచుకొనే విధానం అలాగే రేపు జరగబోయే నులిపురుగులు నివారణ కోసం ఆల్బెండజోలు మాత్రలు తప్పకుండా రెండు సంవత్సరాల పిల్లలు నుంచి 18 సంవత్సరాల పిల్లలు అందరికి అంగన్వాడీ స్కూల్ మరియు ప్రాథమిక ప్రాతమికొన్నత, కళాశాల విద్యార్థులు అందరు మాత్రలు వేసుకోవాలని వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆదిశేషగిరి ఉపాధ్యాయులు జాఫర్, సీ హెచ్ ఓ నాగమని, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఆశ కార్యకర్తలు లక్ష్మి, ఈరమ్మ, హరిత పాల్గొన్నారు.

# శివనామ స్మరణలతో మారుమ్రోగిన లేపాక్షి..







▸▸ మొదటి పేజీ తరువాయి

రథోత్సవం పురవీధుల గుండా భజన మందిరం వరకు కొనసాగింది. హైదరాబాద్ కు చెందిన వెంకట అన్నమాచార్య ట్రస్ట్ సభ్యులు రథోత్సవం ముందు నిర్వహించిన కోలాట కార్యక్రమం అందర్నీ అలరించింది. శివ రాత్రి రథోత్సవ కార్యక్రమానికి వేలాదిగా ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు కు చెందిన భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు..బ్రహ్మ రథోత్సవ సందర్భంగా పలువురు దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. త్రాగునీరు, మజ్జిగ, పానకం కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శిలు సురేంద్ర, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ ఎస్టీ రామాంజనమ్మ, పిఏ బాలాజీ, మండల తెలుగు దేశం పార్టీ కన్వీనర్ అభిలాష్, రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, టిడిపి అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్, నాగరాజు, మారుతి ప్రసాద్, సిరివరం కిష్టప్ప, జనసేన మండల నాయకులు బాలాజీ, లోకేష్, బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి, బజరంగ్ దళ్, కోడిపల్లి ఎంపీటీసీ గంగాధర్ , సతీష్, నాగరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు. పలువురు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. బసవన్న వీధిలో లేపాక్షి మాజీ ఎంపీటీసీ చలపతి కుమారుడు వినయ్ ప్రతాప్ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. లేపాక్షి ఆలయ ఆవరణంలో ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జగదీష్ మిత్రమండలి సభ్యులు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనసేన మండల అధ్యక్షుడు బాలాజీ భారీ ఎత్తున మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. స్థానిక బస్టాండులో దుర్గప్ప కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

# జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి తిమ్మప్ప సేవలు ప్రశంసనీయం





▸▸ మొదటి పేజీ తరువాయి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ మలోల, పలు శాఖల జిల్లా అధికారులు శాలువా కప్పి, జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు. అర్హులైన మాజీ సైనికులకు వారి కుటుంబ సభ్యులకు, వీర నారీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను అందించడంలో, సైనిక పతాక దినోత్సవ నిధికి గత సంవత్సరం, ఈ సంవత్సరం ఇప్పటి వరకు దాదాపు రూ 15 లక్షల విరాళాల్ని సేకరించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు అర్హులైన మాజీ సైనికులకు వ్యవసాయ భూమి పంపిణీకోసం ఫైళ్లు సిద్ధం చేయించడంలో మండల, డివిజనల్, కలెక్టరేట్ రెవెన్యూ అధికారుల తో తిమ్మప్ప చక్కగా సమన్వయం చేశారని, కొనియాడారు. జిల్లా యంత్రాంగం, జిల్లా అధికారుల మధ్య జిల్లా అధికారుల సంఘం నాయకుడిగా ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాల్లో మంచి సమన్వయం చేశారని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ , జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ , డిఆర్ఓ మాలోలా తదితరులు తిమ్మప్ప సేవలను ప్రశంసించారు.

### త్రివిధ దళాల సైనిక పతాకాని నిధికి రూ.2.50 లక్షల విరాళం అందజేత

త్రివిధ దళాల సైనిక పతాక నిధికి అనంతపురము మెప్మా పీడీ విశ్వజ్యోతి, అధికారి భవాని, మెప్మా ఎస్ హెచ్ జీ మహిళా సంఘాల ప్రెసిడెంట్, కార్యదర్శి, ట్రెజరర్ లు మెప్మా ఎస్ హెచ్ జీ ల తో సేకరించిన రూ. 2.50 లక్షల విరాళం చెక్కును జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ చేతుల మీదుగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప కు అందించారు.

జిల్లా సైనిక సంక్షేమ అధికారిగా, జిల్లా అధికారుల సంఘం జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించడంలో తనకు సంపూర్ణంగా సహకరించి ప్రోత్సహించిన అనంతపురము, శ్రీ సత్యసాయి జిల్లాల మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఇరు జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, డిఆర్ ఓ లు, డిఎల్ ఎస్ ఏ జడ్జి కి, రెవెన్యూ, పోలీసు అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులకు, మాజీ సైనికులకు, వీర నారీలకు, సిబ్బందికి జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి తిమ్మప్ప కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు మాలోల , జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రామ సుబ్బా రెడ్డి, జిల్లా ఫైర్ సర్వీసెస్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ శివశంకర్, మెప్మా పీడీ విశ్వజ్యోతి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా వ్యవసాయ అధికారి రవి, డిఈఓ ప్రసాద్ బాబు, జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కమిటీ, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం.వెంకట రమణ నాయక్, ఎల్డిఎం నరేష్ , ఉమ్మడి జిల్లా ఎస్సి కార్పొరేషన్ ఈడి కుముద, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా గ్రంథాలయం సెక్రెటరీ కమ్మన్న, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీకృష్ణదేవరాయల 555 వ జయంతోత్సవం..

### రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు..

**యువజన అధ్యక్షులు తొండపు నాటి రమేష్ రాయల్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ..**

**శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి నివాళులర్పించిన బలిజ ప్రముఖులు**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయల 555 వ జయంతోత్సవ కార్యక్రమాన్ని సోమవారం అనంతనగరంలో అట్టహాసంగా నిర్వహించారు. రాయలసీమ బలిజ మహా సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు తొండపు నాటి శంకరయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక బాలాజీ కళ్యాణమండపం నుంచి ఎన్టీఆర్ సర్కిల్, క్లాక్ టవర్, ఫ్లైఓవర్ మీదుగా నడిమి వంక వద్దనున్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి బలిజ ప్రముఖులు, బలిజ కమిటీ సభ్యులు, బలిజ మహిళా కమిటీ సభ్యులు, బలిజ సోదరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పాములరాయి వెంకటేష్, బళ్లారి వెంకటరాముడు, యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్, ఉన్నం విజయభాస్కర్, కోనేటి సాయి ప్రసాద్, లాయర్ పద్మజ,



లలిత్ కుమార్, జివి రమణ, పావురాల శేఖర్, దండు శ్రీనివాసులు, లింగమయ్య, ప్రభాకర్, తుమ్మల సూరి, తుమ్మల లక్ష్మన్న, రవి రామకృష్ణ, గుర్రం నాగభూషణం, టమోటా కృష్ణ, రంగనాయకులు, శ్రీధర్, నాగరాజు, పగడాల నాగభూషణం, నాగేంద్రప్రసాద్, పేరూరు శ్రీనివాస్, పాములరాయి రఘు, శీన రాము, గురుమూర్తి కొండ రమణ, వెంకటేశులు పూల పాండు రాపా ధనుంజయ, ధ్రువ నాగేంద్ర రఘు రాజేష్, నరేష్ అవ్వకు విజయ్, ముప్పూరి కృష్ణ, గురు శంకర్ జయరాం పెద్ద సంఖ్యలో రాయలసీమ బలిజ సంఘం కమిటీ సభ్యులు, బలిజ సోదరులు పాల్గొన్నారు.



భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్, అధ్యక్షులు శంకరయ్య, బలిజ ప్రముఖ నాయకులు

# అత్యంత భక్తి శ్రద్ధలతో పెద్దమ్మ

## వీర నారాయణ స్వామి జాతర పోటెత్తిన భక్తులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మహా శివరాత్రి పర్వదినం మరుసటి రోజున మండల పరిధిలోని సంకేపల్లి పరుష రామానులలో ప్రత్యేక గద్దెపై కొలువై భక్తులకు దర్శనభాగ్యం కల్పించి వీరనారాయణ స్వామిని. స్థానిక పాత ఊరు శివారులో కొలువై భక్తులకు దర్శన భాగ్యం కల్పించే పెద్దమ్మతల్లిని దర్శించుకోవడానికి వేలాదిగా తరలివచ్చిన భక్తుల శరణు ఘోషలతో ఆ ప్రాంతాలు ప్రతిధ్వనించగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. నిత్యం కమ్మవారిపల్లిలో కొలువై భక్తులతో నిత్య పూజలు అందు కొనే మహిమాన్వితుడు వీరనారాయణ స్వామి శివరాత్రి మరుసటి రోజున సంకేపల్లి పరుష మానులలోకి తరలివచ్చి సాయంకాలం వరకు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆనవాయితీ. ప్రత్యేక గద్దెపై అత్యంత సుందరంగా వివిధ పరిమళభరితం పుష్పాలు వెండి గొడుగులతో తీర్చిదిద్దిన వెలవల



గంపలో ప్రతిష్టమైన స్వామి వారిని చుట్టుపక్కల ప్రాంతాల తో పాటు దూరప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చి భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చు కోవడం జరుగుతోంది. గ్రామ సీమలు శాంతి సౌభాగ్యాలతో పాడి పంటలతో శాంతి సామరస్యాలతో ఉండాలని, ఎటు వంటి ఇది బాధలో కలగకుండా వానలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకునే రైతులు తమ భక్తి చాటుకొనడానికి తమ నేస్తాలైన ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, వాహనాలను ప్రత్యేకంగా అలంకరించి స్వామివారి గద్దె చుట్టూ అత్యంత భక్తి శ్రద్ధలతో కోలాహలంగా ప్రదర్శనలు చేసి తమ మొక్కులు తీర్చుకోవడం ఇక్కడి ప్రత్యేకత. కమ్మవారి పల్లిలో కొలువైన వీర నారాయణ స్వామి అత్యంత మహిమాన్వితుడు. శక్తి స్వరూపుడని స్వామివారిని నేరుగా చూడలేరని, ఎల్లవాలగంపలో స్వామిని ప్రతిష్ఠించే సమయంలో సైతం పూజారులు స్వామి వారిని నేరుగా చూడకుండా కళ్ళకు గంతలు కట్టుకోవడం జరుగుతుందని పూజారులు తెలిపారు. శివరాత్రి మొరసటి రోజున తెల్లవారుజాము న కమ్మవారి పల్లి నుండి పరుషమానులలోకి భక్తుల శరణు ఘోష లు, నినాదాలు, సంకీర్తనలు, సాంప్రదాయ



మేళతాళాల మధ్య ఊరేగుతూ వచ్చి గద్దెపై కొలువై సాయంకాలం వరకు దర్శనం కల్పించడం జరుగుతుందని అనంతరం స్వామి వారు కమ్మవారిపల్లికి తరలి వెళ్లడం జరుగుతుందని వారు తెలిపారు. స్థానిక పాత ఊరిలో నీ దేవాలయంలో నిత్య పూజలు అందుకునే పెద్దమ్మతల్లి శివరాత్రి మరుసటి రోజున పట్టణ శివారులో కొలువై భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుంది. ఏడాదికి ఒక రోజున శివరాత్రి మరుసటి రోజు ప్రత్యేక గద్దెలపై కొలువై భక్తుల దర్శన భాగ్యం కల్పించే వీరనారాయణ స్వామి, పెద్దమ్మ తల్లిని దర్శించుకొనడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి తమ మొక్కులు తీర్చుకోవడం జరుగుతుంది. ఒకే రోజు రెండు జాతరలు జరగడంతో మండల వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.





# ముస్లిం బాల, బాలికల విద్యాభివృద్ధికి మున్సిపల్ చైర్మన్ జేసీ భరోసా..

## – మజీద్,మదరసా ప్రారంభం

**పుట్లూరు, మేజర్ న్యూస్:** ముస్లిం బాల,బాలికల విద్యాభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటానని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. తాడిపత్రి పట్టణం ఏటిగడ్డ పాలెం బైపాస్ రోడ్డు వద్ద నూతనంగా మస్జిదే గౌసే ఆజం మసీదు , మదరస ప్రారంభోత్సవం కార్యక్రమశీ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునిసిపల్ చైర్మన్ శ్రీ జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మసీదులోనే ఏర్పాటు చేసిన మదరసాకు జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి రూ. 1 లక్ష విలువ చేసే 4 కంప్యూటర్ లను ముస్లిం బాల, బాలికలకు కంప్యూటర్ శిక్షణ కోసం మదరసా పెద్దలకు అందచేశారు. ముస్లిం బాల, బాలికల విద్యాభివృద్ధి కోసం తాను అవసరమైన అన్ని వసతులను కల్పిస్తానని జెసి ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు అధ్యక్షులు మహమ్మద్ అయుబ్ . హిరాపురం నియాజ్ బాషా, హిరాపురం గయాజ్ బాషా(మున్నా), వైస్ చైర్మన్ షేక్షావలి, మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ రహమాన్, గోరా , నజీర్, నూర్, నాసిర్, షమీర్ తదితర ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన

## ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

**ఓడిచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి సన్నిధానం ఆవరణలో సోమవారం పురో హితులు పంచరత్న సురేష్ శర్మ మంత్రోచ్చారణలతో నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల



ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా శివుడి చెంతనే భక్తుడు కార్యక్రమంలో భాగంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానంలో శివాలయంలో శివలింగానికి వందలాది మంది భక్తులు త్రివేణి సంగమం, కుంభమేళా, కృష్ణా జలాలతో స్వయంగా ఒకరోజు పాటు జలాభిషేకం, స్పర్శ దర్శనం చేసుకునే సౌకర్యాలు కల్పించారని, ఎం. కొత్తపల్లి గ్రామానికి చెందిన అశ్విని, వెల్డింగ్ గిరి సహాయ సహకారాలతో నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్ర మాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న దానం ఏర్పాటు చేశారని తెలిపారు. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండు రోజులు చిన్నారులు, బాలబాలికల సాంస్కృతిక కార్యక్రమాలు,భజన కళాకారులు భక్తిగీతాలతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. శివ రాత్రి ఉత్సవాల్లో పాల్గొని శుభప్రదం చేసిన దాతలకు, భక్తులకు, సంప్రదాయ నృత్యాలు ప్రదర్శిం చిన బాలబాలికలకు, కళాకారులకు,పురప్రజలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞ తలు తెలిపారు. నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో కానిస్టేబుల్ నరేష్ కుటుంబ సభ్యులు, రెయిన్ బో స్కూల్ కరస్పాండెంట్ జయసింహారెడ్డి,జ్ఞానసాయి స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ మోహన రెడ్డి, వ్యాయమ ఉపా ధ్యాయుడు గోపి, విఆర్ఓలు లోకేశ్వరి, శ్రీలత,వాసు,శివాలయం నిర్మాణ దాత రఫీ, సేవలు హెల్పర్ రవి,ఆనంద్,గణేష్,మంజు, శీను, సునీల్ ,కార్తీక్, కర్ల వేణుగోపాల్, ఉత్తమరెడ్డి, వినయ్, రఘు,మల్లెల రమేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్:** క్షయవ్యాధితో బాధపడుతున్న రోగులకు పోషకాహార కిట్లను సోమవారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు కదిరి నియోజకవర్గం శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అమలు అవుతున్న టి.బి. ముక్త్ భారత్ అభియాన్ -- పోషణ యోజన పథకం కింద ఈ కార్యక్రమం కొనసాగుతోంది. శాసనసభ్యులు వెంకట ప్రసాద్ మాట్లాడుతూ సంగ్వా, ఏజీ అండ్ పి ప్రథం కంపెనీ సహకారంతో క్షయ వ్యాధి రోగులకు శనగలు, కంది బేడలు, పెసర బేడలు, చెనిగి విత్తనాలు వంటి పోషకాహార పదార్థాలతో కూడిన ప్రత్యేక పోషణ కిట్లను అందజేశామని



తెలిపారు. నియోజకవర్గం మొత్తంలో 276 మంది టి.బి. రోగులకు ఈ పోషకాహార కిట్లు పంపిణీ చేయగా, కదిరి మున్సిపాలిటీ పరిధిలో 109 మంది లబ్ధిదారులు ఈ సహాయాన్ని పొందినట్లు వివరించారు.క్షయవ్యాధి నిర్మూలన లో పోషకాహారం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం కేవలం వైద్య చికిత్సతోనే కాకుండా రోగులు త్వరగా కోలుకునేందుకు అవసరమైన పోషక మద్దతును కూడా అందిస్తోందని చెప్పారు. ప్రజలు భయపడకుండా టి.బి. పరీక్షలు చేయించు కుని, ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత చర్యలు చేపడుతుంది. పోషణ మద్దతు, స్క్రీనింగ్ క్యాంపులు, అవగాహన కార్యక్రమాలు వంటి చర్యలు కూడా అమలు అవుతున్నాయి. టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద రోగులకు ఉచిత చికిత్సతో పాటు పోషణ భత్యం వంటి మద్దతు కూడా అందించబడుతోంది. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా మా కూట మి ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. క్షయవ్యాధి నిర్మూలనలో ప్రభుత్వం, ప్రజలు కలిసి ముందుకు సాగితేనే సంపూర్ణ విజయం సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీబి యూనిట్ సూప ర్వైజర్లు శ్రీనివాసులు, విజయ్ కుమార్ టి బి హెచ్ వి పద్మావతి, ప్రేమలత పాల్గొన్నారు.

# మండలం లోని శంకరగల్లు గ్రామంలో త్రాగునీరు సమస్య తీవ్రత



**గుడిబండ మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా లోని గుడిబండ మండలం శంకరగల్లు గ్రామంలో గత కొన్ని రోజులుగా మంచినీటి సరఫరా సక్రమంగా లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం మహిళలు మరియు వృద్ధులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో పైపులైన్ ద్వారా నీటి సరఫరా సరిగా జరగకపోవడం వల్ల ప్రతిరోజూ తాగునీటి కొరత ఏర్పడుతోంది. సమస్యపై పలుమార్లు అధికారులకు తెలియజేసినా సరైన చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి, గ్రామ ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 555 వ జయంతి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** దక్షిణ భారతదేశ మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల 555వ జయంతినిపుట్టపర్తి సాయి ఆరామం లో సోమవారం ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తి బలిజ సంగం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయల జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పుట్టపర్తి బలిజ సంగం తరుపున పుట్టపర్తి శాసన సభ్యురాలు బలిజల వినతుల మేరకు శ్రీకృష్ణ దేవరాయుల జయంతి వేడుక ను. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నిర్వహించాలని. బలిజల ను బీసీలలో చేర్చుటకు రాష్ట్రం లోని శాసన సభ్యులు శాసన సభ లో చర్చించి బలిజ, కాపులను బీసీల్లో చేర్చాలని, కూటమి నాయకులను కోరారు. కాపు కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు చింతా దామోదర్, బాల గంగాధర్, రాము , మారుతి ఆంజనేయులు ఆదినారాయణ ,ముత్యాలు, మధు, సంగా శ్రీనివాసులు ఆకుల మల్లికార్జున, సమ్మిటి శీనా ,రామాంజినేయులు, హరినాథ్, నవీన్, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం ॥ 17 ఫిబ్రవరి 2026 ॥

రాప్తాడు, ధర్మవరం, పెనుకొండ

PUTTAPARTHI

www.suryaa.com

శ్రీ సత్యసాయి

## ప్రతి గుడి ముందు రాయలవారి విగ్రహం ఏర్పాటు చేయాలి

### చరిత్రకారుడు మైనా స్వామి



గోరంట్ల, మేజర్ న్యూస్ : విజయనగర సామ్రాజ్య మహా చక్రవర్తి, మహాధర్మవేత్త, సనాతన ధర్మ పరిరక్షకుడు, శ్రీ కృష్ణదేవరాయల విగ్రహాలు ప్రతి గుడి ముందు ఏర్పాటు చేయాలని చరిత్రకారుడు మైనాస్వామి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విజయనగర్ లో శ్రీ కృష్ణదేవరాయల 555వ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని వేల దేవాలయాలను రాయలవారు నిర్మించి, సనాతన ధర్మాన్ని పరిరక్షించినందుకు నివాళిగా రాయల విగ్రహాలను ప్రతి గుడి ముందు ఏర్పాటు చేయడం ప్రభుత్వ విద్యుక్త ధర్మమని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణ రాయల వారు తమ పాలనా కాలంలో గుడులకు ఇచ్చిన వజ్ర వైఢూర్యాలు, రత్నఖచిత బంగారు ఆభరణాలు, భూముల విలువను లెక్కకట్టితే లక్షల కోట్ల సంపద అవుతుందని మైనాస్వామి అంచనా వేశారు. ఆలయాల ముందు విగ్రహాల ఏర్పాటు గురించి మాట్లాడడానికి దేవాదాయ శాఖ మంత్రిని త్వరలో ఒక చరిత్రకారుల బృందం కలుస్తుందని ఆయన పేర్కొన్నారు. చేతికి చిక్కిన శత్రువులను రాజబంధువులుగా భావించి, రాయలవారు పాటించిన రాజనీతిని నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాలని చరిత్రకారుడు చెప్పారు. ఫిబ్రవరి 16న రాయల జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, రాయల పరిపాలనను ప్రభుత్వం మార్గదర్శకంగా తీసుకోవాలని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సోమశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రాయల్ వేణుగోపాల్ నరేంద్ర, లక్ష్మీనారాయణ, జనసేన నాయకులు సంతోష్, నగేష్, డాక్టర్ పూల ఆదేష్, విశ్వంభర సంస్థ అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, నాగభూషణ తదితరులు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎండిఆర్టీ ఏజెంట్లను సన్మానించిన ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరంలో ఎల్ఐసి కార్యాలయంలో గత పది సంవత్సరాలుగా ధర్మవరం ఎల్ఐసి ఏజెంట్లు ఎండిఆర్ టి సాధించిన ఎల్ఐసి ఏజెంట్ల ను బ్రాంచ్ కార్యాలయంలో మేనేజర్ పి విజయ్ శేఖర్ దుశ్యాలవాతో సన్మానించారు. ఎం డి ఆర్ టి దినోత్సవ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఎం విజయ శేఖర్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలలో ఎండిఆర్టి కి అర్హత సాధించిన ఏజెంట్స్ మిత్రుల సమావేశం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో మేనేజర్ విజయ శేఖర్ మాట్లాడుతూ ఎండీఆర్టీ యొక్క ప్రాధాన్యత సాధించవలసిన ఆవశ్యకత కలిగే ప్రయోజనాలు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ ఓ ఆనంద్, ఎల్ఐసి ఏం డి ఆర్ టి ఏజెంట్లు సీ,ఎమ్ క్లబ్స్ మెంబర్స్ సంద్ర రమేష్, డివి రమణారెడ్డి, నాగరాజు, లక్ష్మీనారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన శ్రీ కృష్ణదేవరాయల 556వ జయంతి వేడుకలు

### - బలిజ సంఘం నాయకులు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని బలిజ సంఘం నాయకులు శ్రీ కృష్ణదేవరాయల 556వ జయంతిని బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బలిజ కళ్యాణ మండపం వద్ద నుండి తట్టరు బజార్, అంజుమాన్ సర్కిల్, పిఆర్టి స్టేట్, కళా జ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బలిజ సంఘం తాత్కాలిక అధ్యక్షుడు కదిరింటి శ్రీరాములు మాట్లాడుతూ తన పరిపాలనా విధానాలతో కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల అభివృద్ధికి బీజం వేసిన దార్శినికుడు శ్రీ కృష్ణదేవరాయులు అని కొనియాడారు. ఆయన పాలన వందల ఏళ్లు గడుస్తున్నా ఆయన సాధించిన అభివృద్ధి, పరిపాలనలో ప్రవేశపెట్టిన విధానాలు నేటికీ కొనసాగుతుండడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో కదిరింటి శ్రీరాములు, ఫణి కుమార్, కొండ, మాసపల్లి సాయికుమార్, పసుపులేటి కళ్యాణ్, సంకు అఖిల్, ఫణి కుమార్, సంద్రా రమేష్, అరవింద్, గుండ్లపల్లి ధనుంజయ, పెద్దిరెడ్డి గారి శ్రీనివాసులు, దాసరి సురేష్, శ్యామ్, మహేష్, లోనుకోట బాబు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు రీ నోటిఫికేషన్ జారి

### - ఎక్సైజ్ సీఐ ఎన్ చంద్రమణి

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్, ధర్మవరం పరిధిలోని మద్యం దుకాణాలకు రీ-నోటిఫికేషన్ జారి చేయబడినది అని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎన్ చంద్రమణి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జిఎస్ నెంబర్ ఎస్ ఎస్/13 - బత్తలపల్లి మండలం, జి ఎస్ నెంబర్ ఎస్ ఎస్/18 - ముదిగుబ్బ మండలం లలో రీ నోటిఫికేషన్ ఉంటుందని తెలిపారు. సత్య సాయి జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా అధికారి ఎస్ గోవింద నాయక్ ద్వారా పై రెండు మద్యం దుకాణాలకు రీ-నోటిఫికేషన్ జారి చేయబడినది అని తెలిపారు. పై దుకాణాలకు సంబందించి అర్హత కలిగిన అబ్యార్తుల నుంచి ఆన్లైన్ లేదా ఆఫ్లైన్



విధానాలలో దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి అని తెలిపారు. దరఖాస్తులు ఫిబ్రవరి 12వ తేదీ నుండి 21వ తేదీ సాయంత్రం 5గంటల వరకు స్వీకరించబడునని తెలిపారు. సత్య సాయి జిల్లా లోని 08 ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ల పరిధి లో దరఖాస్తులు సమర్పించవచ్చు అని తెలిపారు. ప్రతి మద్యం దుకాణానికి ధరకాస్తులు చేసుకోవడానికి రూ. 2,00,000లు నాన్ - రిఫండబుల్ అప్లికేషన్ ఫీజు చెల్లించవలెనని తెలిపారు. దరఖాస్తులు పరిశీలన అనంతరం ఫిబ్రవరి 23వ ఉదయం 8గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, పుట్టపర్తి నందు, జిల్లా కలెక్టర్ ఆధ్యర్యంలో లాటరీ పద్ధతిలో దుకాణాల కేటాయింపు నిర్యహించబడునని తెలిపారు. దరఖాస్తులు గేజిట్ నోటిఫికేషన్ లో పేర్కొన్న అర్హత ప్రమాణాలు, నిబంధనలు, షరతులు పూర్తిగా పరిశీలించి దరఖాస్తులు సమర్పించవలసినదిగా వారు తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధించి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్, ధర్మవరం, ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా కార్యాలయం పుట్టపర్తి సంప్రదించవలసినదిగా వారు తెలిపారు.

## శ్రీ కృష్ణ దేవరాయలు జీవితం ఎందరికో ఆదర్శం

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ కృష్ణదేవరాయలు జీవితం ఎందరికో ఆదర్శమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని బస్టాండ్ వద్ద గల శ్రీ కృష్ణదేవరాయల విగ్రహానికి వారి జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు భాషకు ఆంధ్రుల గౌరవానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. రాయలు జీవితము నుంచి ప్రేరణ పొందాలని సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమములో కూడా వారు పాల్గొని అందరికీ అన్నదానం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న నిర్వహించే చేనేత గర్జనను విజయవంతం చేయండి

### - చేనేత కార్మిక సంఘం నాయకులు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : చేనేత కార్మిక సంఘం, సహకార సంఘాలు, వస్త్ర విక్రయ దారుల సంఘం ఆధ్వర్యంలో చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈ నెల 22న చలో మంగళగిరి చేనేత గర్జనను విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 22న మంగళగిరిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం గాలి గోపరి నుండి నూతన సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని, నేతన్న సర్కిల్ ఎన్ఆర్ఐ హాస్పిటల్ దగ్గర సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో పలుచోట్ల వాల్పోస్టర్లను వారు అతికించారు. మొత్తం 16 సంఘముల నాయకులు ఈ సభలో పాల్గొంటున్నారని, ధర్మవరం నియోజకవర్గము నుండి వందల సంఖ్యలో చేనేత కార్మికులు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు పాల్గొన్నారు.





## హర హర మహాదేవ... శ్రీ రామలింగేశ్వర

### నేత్రపర్వం జరుట్ల రామలింగేశ్వర స్వామి రథోత్సవం

వజ్రకరూర్, మేజర్ న్యూస్ : దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ జరుట్ల రామలింగేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలు స్వామి రథోత్సవాన్ని పురస్కరించుకుని హరోం హర శంభో శంకర హర హర మహాదేవ రామలింగేశ్వరా అన్న ఓంకార నాదంతో మార్మోగాయి. మాఘ బహుళ చతుర్దశి సోమవారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలం జరుట్ల రాంపురంలో రామలింగేశ్వర స్వామి రథోత్సవం వేలాదిగా తరలివచ్చిన భక్తజనం సందోహం నడుమ వైభవంగా నిర్వహించారు. దేవదాయ ధర్మదాయ సమూహ ఆలయ కార్య నిర్వహణ అధికారి అంగదాల కృష్ణయ్య పర్యవేక్షణలో అర్చకులు ఎస్.ఎం నాగరాజు స్వామి, ఎస్.ఎం రాజేంద్రప్రసాద్ స్వామి, ఎస్.ఎం మంజునాథ స్వామి వేకువ జామునే లింగ రూపంలో ఉన్న రామలింగేశ్వరునికి విశిష్ట పూజలు జరిపారు. మహా శివునికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, బిల్వ పత్ర అలంకరణ వంటి విశేష పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన రామలింగేశ్వరుని దర్శనార్థం ఆలయానికి భక్తాదులు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఉత్సవాల్లో భాగంగా రామలింగేశ్వరునికి అభిషేక అర్చనలు, రథ సంప్రోక్షణ, కలశ స్థాపన, హోమాలు భక్తిశ్రద్ధలతో జరిపారు. సాయంత్రం నిర్దేశిత సమయం 5 గంటలకు స్వామివారిని వేద మంత్రోక్షరణ నడుమ బాజా భజంత్రీలతో ఊరేగింపుగా తీసుకొచ్చి మహారథంపై కొలువుదీర్చారు. అనంతరం భక్తజన సందోహం నడుమ మహా రథాన్ని ఆలయ పురవీధుల వెంబడి లాగి తిరిగి యధా స్థానానికి చేర్చారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి జరిగిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు నియోజకవర్గం నుంచే కాకుండా జిల్లా వ్యాప్తంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపాల్ యాదవ్, ఆలయ సిబ్బంది గ్రామ పెద్దలు, వేలాదిగా భక్తజనం పాల్గొన్నారు. ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది పర్యవేక్షణలో వజ్రకరూరు ఎస్సై నాగ స్వామి రథోత్సవంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది లాలేష్ పాల్గొన్నారు.

## అలరారిన నృత్య ప్రదర్శన - గురువు మానస



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణములోని కదిరి గేటు వద్ద గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో పట్టణంలోని చక్రవర్తి థియేటర్ వద్ద గల కాలభైరవ ఆలయ వద్ద కూడా మహాశివరాత్రి పురస్కరించుకొని పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మానస నృత్య కళా కేంద్రం వారిచే నృత్య ప్రదర్శనను గురువు మానస ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం 15 మంది చిన్నారులచే ఈ నృత్య ప్రదర్శన గావించారు. తదుపరి ఆలయ కమిటీ వారు వారు చేసిన నృత్యం పట్ల అభినందనలు తెలుపుతూ మెమొంటోలను బహుమతులను అందజేశారు. తదుపరి గురువు మానసను ఘనంగా సత్కరించారు. గురువు మానస మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మాకు ఇచ్చినందుకు ఆలయ కమిటీ వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాట్య కళాకారుల తల్లిదండ్రులు, భక్తాదులు పాల్గొన్నారు.

## దర్గా హోన్నూర్ శివాలయంలో భజన

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం దర్గా హోన్నూర్ గ్రామంలో వెలిసిన శివాలయంలో మహాశివరాత్రి సందర్భముగా రెండు రోజుల పాటు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. రెండు రోజులుగా మహిళలు భారీ ఎత్తున తరలివచ్చి పూజల అభిషేకాలు చేయించుకొని మొక్కుబడులను తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఐదు కోట్ల మంది ప్రజల అభ్యున్నతి, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజారంజక బడ్జెట్

- విజన్ 2047 లక్ష్యంగా ముందుకెళ్తున్న ప్రభుత్వం
- ప్రజా సంక్షేమ పథకాల కోసం పెద్దపీట
- రైతాంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ 13 వేల కోట్లు కేటాయింపు
- పేదవాడి సొంతింటి కల నెరవేర్చడానికి రూ. 6750 కేటాయింపు
- మైనార్టీల అభ్యున్నతి కోసం 6వేల కోట్లు
- అబద్దాలు వల్లివేయడంలో జగన్ దిట్ట
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది అభ్యున్నతి, సంక్షేమం వారి ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026- 27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ఉందని, ప్రజారంజక బడ్జెట్ అంటూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ 2047 రూప కల్పన దిశగా ముందుకు సాగు తోం దంటూ తెలిపారు. బడ్జెట్ నందు రైతాంగానికి, విద్యుత్ రంగానికి సంక్షేమానికి పెద్దపీట చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం బడ్జెట్ నందు 91,527 కోట్లను కేటాయించారని, ప్రజల సంక్షేమం కోసం ఒక ఆర్థిక సంవత్సరంలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం రికార్డు అంటూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కొనియాడారు. అలాగే పేదవాడి సొంతింటి కల నెరవేర్చడం కోసం రూ.6750 కోట్లు, బీసీల సంక్షేమం కోసం రూ.50 వేల కోట్లు, ఎస్సీ సంక్షేమం కోసం రూ. 20వేల కోట్లు, మున్సిపల్ పట్టణ అభివృద్ధి కోసం రూ.14 వేల కోట్లు, విద్యుత్ రంగానికి 13,934 కోట్లు, పాఠశాల విద్యకు రూ. 32,308 కోట్లు, ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల కోసం 27,719, వైద్య ఆరోగ్య రంగానికి రూ.19306 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికి రూ. 6600కోట్లు, ఇతర పథకాలకు నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. విజన్ 2047 లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ప్రతి ఏడాది మార్పు వచ్చేలా అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధికి, బలహీనవర్గాలు జీవన ప్రమాణాల్లో మార్పు జరిగేలా బడ్జెట్ను రూపొందించడం జరిగిందని ఎమ్మెల్యే కొనియాడారు. అలాగే ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ వ్యవసాయం, సాగునీటి రంగం, విద్యా వైద్యరంగాలను బలోపేతం చేస్తూ యువతకు ఉపాధిని పెట్టుబడులను ఆకర్షిస్తూ బడ్జెట్ను రూపొందించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కదిరి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి అబద్దాలను వల్లి వేయడంలో దిట్టా అంటూ విమర్శించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై జగన్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. ఈ బడ్జెట్ పై ఎక్కడైనా బహిరంగ సిద్ధమంటూ ఎమ్మెల్యే ఎమ్మెల్యే సవాల్ విసిరారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, రాజశేఖర్ బాబు పాల్గొన్నారు.



## చరవాణి రీఛార్జ్ కోసం తండ్రి డబ్బులు ఇవ్వలేదని మనస్థాపంతో కుమారుడు ఆత్మహత్య

### కల్యంలో ఘటన



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ఒక్కగానొక్క కొడుకు ఉండడంతో ఆ తల్లి తండ్రికి బాసటగా నిలిచే కుమారుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలో సోమవారం చోటుచేసుకుంది.... గ్రామస్తులు పోలీసులు వివరాల మేరకు... మండలంలోని కల్యం గ్రామానికి చెందిన రామకృష్ణ లక్ష్మీ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక్క కుమారుడు నవీన్ కలడు.. ఈ నేపథ్యంలో నవీన్ 5వ తరగతి వరకు చదువుకుని, తండ్రి రామకృష్ణకు పొలం పనుల్లో సహాయకంగా ఉండేవాడు.. అయితే ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం తాను వాడుకునే చరవాణి రీఛార్జ్ చేయించుకోవడానికి నవీన్ తండ్రిని డబ్బులు అడిగాడు.. తండ్రి ప్రస్తుతానికి డ్వాక్రా సంఘం డబ్బులు కట్టాల్సి ఉందని , ప్రస్తుతానికి తన వద్ద డబ్బులు లేవని తండ్రి సమాధానమిచ్చాడు... అయితే కుమారడు మాత్రం నేను ఒక్కగాన ఒక కుమారుడు కోరిన వెంటనే నాకు రీఛార్జ్ కూడా చేయలేకపోవడంతో మనస్థాపానికి గురై తమ పొలంలోనే పురుగులు ముందు తాగి ఆత్మహత్యానికి పాల్పడ్డాడు... దీంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటినా రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు... నవీన్ పరిస్థితి విషమించడంతో మెరుగనే చికిత్స నిమిత్తం బళ్లారి విమ్స్ కు తరలించగా చికిత్స పొందుతూ నవీన్ (17) మృతి చెందాడు... మృతుడి తండ్రి రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు... ఒక్కగానొక్క కుమారుడు మరణించడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి....

## చిగతూర్పి గ్రామం లో మేకల మందపై చిరుత దాడి

### మేకలే జీవనాధారం రైతు బసవరాజు

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం చిగతూర్పి గ్రామంలో ఆదివారం రాత్రి చిగతూర్పి రైతు బసవరాజు మేకల మందపై చిరుత దాడి చేసింది ఘటనలో రెండు మేక పై దాడి ఘటన లో రెండు మేకలు అక్కడికక్కడే మరణించాయి దీన్ని తెలుసుకున్న రైతులు స్థానికులు దిగ్భ్రాంతికి గురి అయ్యారు ,చిరుత సంచారం హిరేతూర్పి గుట్ట నుంచి చిరుత చెరువు లోకి చొరబడి చెరువు పక్కన ఉండే మందపై దాడి చేసింది అని స్థానికులు రైతులు తెలిపారు ఈ ఘటన స్థలాన్ని సందర్శించిన వెటర్నరీ అధికారులు మరియు అటవీ సిబ్బంది వచ్చి జరిగిన ఘటన పై నింగప్ప కుమారుడు బసవరాజు చర్చించగా రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ నేను జీవనం సాగిస్తున్నాను నాకు ముగ్గురు ఆడపిల్లలు ఇలాంటి ఆర్థిక నష్టం వాటిల్లడంతో రైతు తల్లడిల్లిపోయాడు ఆర్థికంగా నష్టపోయిన నాకు ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు,అడవి అధికారులకు విన్నపిస్తూ నాకు తగిన న్యాయం చేస్తారని తెలియజేశారు రైతులకు భరోసాగా ఫారెస్ట్ అధికారులు భరోసా ఇస్తూ దీని ఘటన పై విశ్లేషించి మేకల పై చిరుత దాడి చేయడం తో మేకలు విషపూరితము అని రైతులకు తెలియజేస్తూ మేకలను కాల్చివేశారు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.



## 21మంది జూదర్లు అరెస్ట్

### 21600 నగదు స్వాధీనం

**కుందుర్పి(మేజర్ న్యూస్) :** మండలంలో పేకాటరాయు లపై కుందుర్పి పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు.కుందుర్పి ఎస్సైగా మహేష్ బాధ్యతలు చేపట్టిన తరువాత తనదైన సైలిలో మట్కా,పేకాట స్థావరాలపై ఎప్పటికప్పుడు ప్రత్యక్షదాడులు నిర్వహిస్తూ వ్యక్తులతో పాటు నగదును స్వాధీనం చేసుకొని, వారిపై కేసులు నమోదు చేస్తున్నారు.అందులో భాగంగా సోమ వారం మండలపరిధిలోని నాగేపల్లి గ్రామ శివారు లో పేకాట ఆడుతున్న సమాచారాన్ని అందుకున్న ఎస్ఐ వారిపై దాడిచేసి 8మంది వ్యక్తులతో పాటు 7500-/- నగదు స్వాధీనం చేసుకోగా జంబగుంపు ల గ్రామశివారులో పేకాట స్థావరంపై దాడి చేసి 15మంది వ్యక్తులను అరెస్టుచేసి 1450-/-నగదు స్వాధీనం చేసుకున్నారు. జూదరులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.



## కమనీయం..నీలకంఠేశ్వరుడి కళ్యాణం

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణం, బళ్లారి రోడ్ లో వెలిసిన శ్రీ నీలకంఠేశ్వర స్వామి కళ్యాణోత్సవం సోమవారం కమనీయంగా జరిగింది. కుర్ని శెట్టి కళ్యాణమండపం లో కుర్ని సమాజం ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం "గిరిజా తిరు కళ్యాణ" మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. స్వామి వారి కళ్యాణం తిలకించిన భక్తులు హర హర మహాదేవ అంటూ భక్తి పారవశ్యం లో మునిగి పోయారు. కళ్యాణోత్సవం అనంతరం రథాంగ హోమం, మహామంగళ హారతి నిర్వహించారు . కళ్యాణోత్సవం తిలకించడానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సాయంత్రం గిరిజా సమేత నీలకంఠేశ్వరుడి విగ్రహాన్ని రథంపై ప్రతిష్టించి పురవీధుల్లో రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ గవి మఠం పీఠాధిపతి శ్రీ జగద్గురు కరిబసవ రాజేంద్ర స్వామి హాజరయ్యారు.



## ముదిగుబ్బలో ప్రత్యేక నిఘా కెమెరాల ఏర్పాటు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ, నిరంతర ట్రాఫిక్ పర్యవేక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిరోధం, తక్షణ స్పందన నిమిత్తం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో మూడు ప్రాంతాలలో ప్రత్యేక నిఘా కెమెరా లను ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక హై స్కూల్ సర్కిల్ వద్ద, బస్సు షెల్టర్ వద్ద, కదిరి రోడ్డు లోని రైల్వే గేటు సమీపాన అత్యంత ఆధునిక సాంకేతిక సీసీ కెమెరాలు సోమవారం వాటి నిర్వాహకులు ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల ను జిల్లా కేంద్రంలోని ప్రధాన కార్యాలయానికి అనుసంధానం చేయడం జరుగుతుందని వీటి పర్యవేక్షణ పరిశీలన ప్రధాన కార్యాలయం ద్వారా నిర్వహించడం జరుగుతుందని మ్యాట్రిక్స్, నిర్వాహక సంస్థ అధికారి భాషా తెలిపారు. వేగంగా వచ్చే వాహనాలు, ప్రమాదాలకు గురైన వాహనాల నెంబర్లను, దొంగలించబడిన వాహనాల రాకపోక లను ఈ సీసీ కెమెరాలు ద్వారా నిశితంగా పరిశీలించే అవకాశం ఉంటుంది అన్నారు, వీటి పరిధిలోని ప్రతి కదలిక క్షుణ్ణంగా తమ కంప్యూటర్లలో రికార్డు అవుతాయని తెలిపారు, వాహన ప్రమాదాలు, దొంగ తనాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగిన వీటి ద్వారా తక్షణమేసాయం పొందే అవకాశం ఉంటుందని వారు తెలిపారు.



## వాహనాలకు నిప్పు...

### రూ. ఐదు లక్షల నష్టం

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమీపంలో ఘటన

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమీపంలో సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాలు ఓ కారుకు నిప్పు పెట్టిన ఘటన తీవ్ర కలకలం రేపింది. నగరంలోని అరవింద నగర్ కు చెందిన డాక్టర్ విజయ్ కుమార్, సురేష్ బాబు, గిరీష్ బాబు లకు చెందిన రెండు ద్విచక్ర వాహనాలు మరియు ఓ కారుకు గుర్తు తెలయని ఆగంతకులు కక్షపూరితంగా వ్యవహరించి వాటికి నిప్పు పెట్టారు. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో చోటు చేసుకున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుర్తు తెలియని వ్యక్తులు సమీపంలోని ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ సరఫరాను ఆపివేసిన అనంతరం వాహనాల వద్దకు వచ్చి ఏకంగా వాటిని నిప్పు పెట్టి దగ్ధం చేసినట్లుగా వారు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారిగా తీవ్రమైన నిప్పులు చెలరేగడంతో చుట్టుపక్కల వారు గట్టిగా కేకలు వేయడం చూసిన యజమానులు అక్కడికి చేరుకుని వాటిని ఆపివేసే ప్రయత్నం చేశారు. దీంతో అప్పటికే ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలిపోయాయని వారు తెలిపారు. దీంతో విషయం తెలుసుకున్న టూ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయని కారు వెనుక భాగం పూర్తిగా మంటలకు ఆహుతిగా మారిందని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఐదు లక్షల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





# వైద్య వృత్తిలో విలువలు పాటించాలి

**వైద్య వృత్తిలో విలువలు పాటించకపోతే శిక్షార్హులు**

**మానవత్వంతో వైద్యం అందించాలి**

**మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ**

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల 2020 వ బ్యాచ్ వైద్య విద్యార్థులు 150 మంది హౌస్ సర్జన్ కోర్స్ పూర్తిచేసుకుని మరొక 10 రోజుల్లో స్నాతకోత్సవం జరుపుకోబోతున్న సందర్భంగా మెడికల్ కళాశాల సుశ్రుత హాల్లో "వైద్య వృత్తి లో విలువలు" అన్న అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, మెడికల్ ఎథిక్స్ లోబడి వైద్య వృత్తిని నిర్వహించాలని, లేనియెడల ప్రజలకు విఘాతం కలిగించే విధంగా వైద్య వృత్తి ఉంటే వారిపై కఠిన శిక్షలు ఉంటాయని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, ప్రభుత్వ సర్వజన



వైద్యశాల సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ మల్లేశ్వరి హౌస్ సర్జన్స్ ను ఉద్దేశించి తెలిపారు. ఫోరెన్సిక్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గాలేటి చంద్రశేఖర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైద్య వృత్తిలో పాటించాల్సిన విలువలపై సోదాహరణంగా వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ శ్రీ మాట్లాడుతూ ఎన్ని కోట్లు సంపాదించాం అన్నది ముఖ్యం కాదని ఎన్ని లక్షల మంది ప్రజల హృదయాలలో ఆరోగ్యాన్ని ప్రసాదించడం ద్వారా శాశ్వత స్థానాన్ని పొందాం అన్నదే ముఖ్యంగా వైద్య వృత్తి ఉండాలని, ఆరోగ్య భారతావని నిర్మించడంలో మీరందరూ త్రికరణ శుద్ధితో పనిచేయాలని తెలిపారు. సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ గ్రామాల్లో ,పట్టణాల్లో ఎంతోమంది పేద రోగులకు మీరు విలువైన వైద్యాన్ని నెలలో ఒక్క రోజైన ఉచితంగా నిర్వహించి వారి ఆరోగ్యం మెరుగుపడేలా తీర్చి దిద్దుతారని, చదువుకున్న కళాశాల గర్వంగా చెప్పుకునే విధంగా ఉత్తమ డాక్టర్లగా సమాజంలో సామాజిక బాధ్యతతో సేవలు అందించాలని కోరారు. సామాజిక వైద్యశాస్త్ర విభాగ ప్రొఫెసర్ ఆచార్య డాక్టర్ ఆది నటేష్ కార్యక్రమ నిర్వాహకుడిగా జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, ఆచార్య డాక్టర్ శంకర్, ఆచార్య డాక్టర్ శంషాద్ బేగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హౌస్ సజ్జనులతో ప్రతిజ్ఞ చేయించి ఎథిక్స్ సర్టిఫికెట్స్ ను వైద్య విద్యార్థులకు అందించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# హెంజేరు సిద్దేశ్వరుని బ్రహ్మోత్సవాలు

**బందోబస్తును ఏర్పాట్లను పరిశీలించిన | జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్**





**అమరాపురం మేజర్ న్యూస్** : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అమరాపురం మండలంలో వెలసిన ప్రసిద్ధ పురాతన హేమావతి ఏంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో వారం రోజులపాటు బ్రహ్మోత్సవ కార్యక్రమాలు జరుగు విధితమే. ఈ సందర్భంగా 17, న మంగళవారం అగ్నిగుండ ప్రవేశం జరుగునుంది. ఈ వేడుకలకు ఆంధ్ర, కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారు. 18, న సిడీమానోత్సవం, 19, న చిన్న రథోత్సవం, 20,న బ్రహ్మోత్సవ రథోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. ఈ వేడుకల సందర్భంగా భద్రత ఏర్పాట్లను సోమవారం సాయంత్రం జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. మహాశివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకొని భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకుని, వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లు, వృద్ధులు, మహిళలు మరియు చిన్నారుల కోసం తీసుకున్న ప్రత్యేక సదుపాయాలు, దర్శన క్యూ లైన్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రసాద కౌంటర్లు, మరియు అన్నప్రసాద పంపిణీ వంటి అన్ని అంశా లను క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. వారితోపాటు రూరల్ సి ఐ రాజ్ కుమార్, అమరాపురం ఎస్ఐ వలి భాష, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరే గౌడు మరియు సభ్యులు, దేవాలయ ఈవో నరసింహరాజు, స్థానిక నాయకులు కుమార్ స్వామి రామచం ద్రప్ప, తిప్పజ్జ, క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి, గునేపల్లి దయానంద, ఎంపీటీసీ ఓంకార స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ గౌడ్ రంగప్ప మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# పరమశివుని సేవలో

## ఎమ్మెల్యే పరిటాల సునీత

**తన నివాసంలో స్ఫటిక లింగానికి ప్రత్యేక పూజలు**

**నసనకోటలోని పురాతన శివాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే**

రామగిరి మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పరమేశ్వరుని సేవలో గడిపారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసంలో పరమేశ్వరుని స్ఫటిక లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబసభ్యులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నసనకోట గ్రామంలోని పురాతన శివాలయానికి వెళ్లారు. అక్కడ గ్రామస్థులు, టీడీపీ నాయకులతో కలిసి పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ మహాదేవుని ఆశీస్సులతో రాప్తాడు నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. పేరూరు జలాశయానికి నీరందించే పనులు త్వరగా పూర్తై..ఈ ప్రాంతానికి కృష్ణజలాలు త్వరగా అందాలని కోరుకున్నారు.

# జీవో నెం.23,28 ప్రకారం కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా క్రమబద్ధీకరించండి

**ఎమ్మెల్యే సునీతమ్మను కోరిన నసనకోట, పేరూరు గురుకుల పాఠశాలల అతిథి ఉపాధ్యాయులు**

**-మీ విషయాన్ని సీఎం చంద్రన్న దృష్టికి తీసుకెళ్తాను.. పరిటాల సునీతమ్మ హామీ**

రామగిరి మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల అతిథి ఉపాధ్యాయులను కాంట్రాక్టు ఉద్యోగులుగా పరిగణించేలా తమ వంతు కృషి చేస్తానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ హామీ ఇచ్చారు. మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల అతిథి ఉపాధ్యాయుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదేశాల మేరకు పలువురు అతిథి ఉపాధ్యాయులు సోమవారం వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నివాసంలో కలసి వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ బీసీ గురుకుల పాఠశాలల అతిథి ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన మంచి విద్యా బోధన అందిస్తూ ఇతరులకు మార్గదర్శకులుగా మారుతున్నారని ఆమె కితాబిచ్చారు. మీ అందరికీ ఉద్యోగ భద్రతలో భాగంగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ దృష్టికి కాంట్రాక్టు ఉద్యోగులుగా తీసుకురావడమే లక్ష్యంగా తమ వంతు కచ్చితంగా సహకరిస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అతిథి ఉపాధ్యాయులు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా గురుకుల పాఠశాలలో అతిథి ఉపాధ్యాయులుగాపనిచేస్తున్నామని పేర్కొన్నారు. అతిథి ఉపాధ్యాయులను కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా క్రమబద్ధీకరించేందుకు అప్పట్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు



నాయుడు జీవో నెంబర్ 23, 28 తీసుకొచ్చారన్నారు. ఈ జీవోల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 800 మందిని కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. వ్యాప్తంగా 110 జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు ఉండగా ఇందులో 65 పాఠశాలలకు కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా తీసుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 23 జీవో నెంబర్ ప్రకారం 715 మంది 28వ జీవో నెంబర్ ప్రకారం 85 మందికి అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత కల్పించేందుకు పరిటాల సునీతమ్మ ప్రత్యేక బాధ్యత తీసుకుంటాను అనడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సారథ్యంలో తాము కాంట్రాక్టు ఉద్యోగులుగా అవతరిస్తామనే నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అనితా కుమారి ,హేమలత, నాగజ్యోతి, అరుణ,అనిత ,మహేశ్వరి ,ప్రమీలమ్మ, కాంతమ్మ, తేజస్విని, అనిత, పేరూరు ఉపాధ్యాయులు వెంకటేష్, బి .రవి , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

## తట్రకల్‌లో వైభవంగా వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

### ఘనంగా స్వామి వారి ఉచ్చాయం



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తట్రకల్ గ్రామంలో వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు రెండో రోజు సోమవారం వేడుకగా జరిగాయి. ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు రుద్రాభిషేకం, ఆకు పూజ, అష్టోత్తర శతనామావళి పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. నంది కోళ్లు, వీరభద్ర స్వామి వేషధారణలతో, డప్పు వాయిద్యాల నడుమ భక్తులు ఉత్సాహంగా పురవీధుల గుండా గంగ నీళ్లను తీసుకువచ్చారు. మధ్యాహ్నం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వీరభద్ర స్వామి ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి పల్లకి లో ఉంచి ఊరేగింపుగా తీసుకుని వచ్చి ఉచ్చాయంలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు.

## ప్రభుత్వం వైద్యశాలలో ఎస్బిఐ పాన్ ఇండియా సిఎస్ఆర్ కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పాన్ ఇండియా సిఎస్ఆర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ ప్రియాంక పాల్గొనగా, ఎస్బిఐ మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పాన్ ఇండియా సిహెచ్ఆర్ కార్యక్రమంలో భాగంగా అవేర్ గ్రూప్ తో కలిసి మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలలు మెరుగుపరిచి గ్రామీణులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి ఇవ్వడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో సిటిజి మిషన్, డెస్క్ టాప్ విత్ ప్రింటర్ అండ్ యుపిఎస్, లేబర్ రూమ్ టేబుల్, 3.5 కెవి ఇన్వర్టర్, ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్, ప్రభుత్వ వైద్యశాలకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, వైద్యశాల సిబ్బందిని పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత గ్రామంగా చేసుకుందాం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : చిన్నతనంలోనే మహిళలకు బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, సర్పంచ్ రామ్మోహన్ చౌదరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మండల పరిధిలోని ఆవులన్న ప్రాథమికోన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ రామ్మోహన్ చౌదరి పాల్గొని బాల్య వివాహ ముక్తాభారత్ 100 రోజుల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ చిన్న వయసులోనే చిన్నారులకు బాల్య వివాహాలు చేస్తే, అనారోగ్య సమస్యలు వస్తాయని, పుట్టిన పిల్లలు అనారోగ్యంగా పుడతారని వాటి వల్ల జరిగే అనర్థాలు గురించి క్షుణ్ణంగా వివరించారు. మహిళలకు 18 నుండి 21 సంవత్సరం తర్వాత మహిళలకు వివాహాలు చేయాలని, ఆవులన్న గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా చేసుకుందామన్నారు. అలాగే బాల్య వివాహాల వ్యతిరేకతపై ప్రతిజ్ఞ చేశారు. ఎవరైనా 18 సంవత్సరాలు లోపల ఉన్న బాలికలకు వివాహం చేస్తే వారి తల్లిదండ్రులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలకు ఎమ్మెల్యేకి ఆహ్వానం



కనేకల్, మేజర్ న్యూస్ : ఈ నెల 19వ తేదీ గురువారం నాడు కనేకల్ పట్టణంలో నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలకు రాయదుర్గం నియోజకవర్గ విప్, శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులను ముఖ్య అతిథిగా ఆహ్వానించినట్లు ఆర్య కటిక సంఘం అధ్యక్షుడు యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్య కటిక సంఘం సభ్యులు కలిసి శాసనసభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య కటిక సంఘం అధ్యక్షుడు యువరాజ్, ఉదయ్ కుమార్ అశోక ఆనందం, మాల్యం శీన, వెంకటేష్ , విజ్జి, వీర లాల్, యువ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీలకు అధిక ప్రాధాన్యం

### - టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ కేశగాల్ల శ్రీనివాసులు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ ఎస్టీలకు అధిక ప్రాధాన్యత ఎన్డీఏ ప్రభుత్వం ఇవ్వడం పట్ల టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ కేశగాల్ల శ్రీనివాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బడ్జెట్ పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, ఆర్థిక శాఖ మంత్రి కేశవ్, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా డోలా బాల వీరాంజనేయ స్వామి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతో సంతోషాన్నిస్తున్నాయని అందుకు నిదర్శనమే ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని తెలియజేశారు. ఈ బడ్జెట్లో ఎస్సీలకు రూ.20644కోట్లు, ఎస్టీలకు రూ.9190కోట్లు కేటాయించడం ద్వారా ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కి ప్రభుత్వం ఏవిధంగా కట్టుబడి ఉందో అర్థమవుతుందని తెలిపారు. గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ లను బిచ్చగాళ్ళు గా చేసి, వారికి రావలసిన హక్కులను సైతం హరించివేసారు అని తెలిపారు. అంతేకాక డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అవమానపరిచే విధంగా వారి పేరు మీద ఉన్న అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి జగన్మోహన్ రెడ్డి పేరు పెట్టుకొని దళితులను అవమానించడంతో పాటు, విదేశీ విద్యను కూడా అమలు పరచకుండా దళితులకు తీరని ద్రోహం చేశారని తెలిపారు. దళితులకు అందాల్సిన 27 పథకాలను కూడా రద్దు చేసి, దళితుల అభివృద్ధినీ కూడ అడ్డుకుని తీవ్ర అన్యాయం చేసింది అని మండిపడ్డారు. గత వైసిపి ప్రభుత్వం ఎంతో మంది దళితులపై కూడ ఎస్సీ, ఎస్టీ కేసులు కూడా నమోదు చేయడంతో పాటు, దళిత యువకులను చంపి డోర్ డెలివరీ చేయడం తో పాటు, మేధావులను సైతం చిత్రహింసలు పెట్టి చంపడం జరిగింది అన్నారు. కానీ నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఎంతో మంది దళిత యువకులకు, నిరుద్యోగులకు వివిధ రకాలైన వాహనాలను, వ్యక్తిగత రుణాలను అందించి వారి జీవనోపాధిని మెరుగుపరిచే విధంగా, వారి కుటుంబాలు ఆనందంగా ఉండే విధంగా పథకాలను అమలు చేసి, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం శుభదాయకమన్నారు. అలాగే ప్రస్తుత బడ్జెట్లో కూడ ఎస్సీ, ఎస్టీలకు కోట్ల రూపాయలు కేటాయించి, సామాజిక న్యాయాన్ని పాటిస్తూ సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోంది అని తెలిపారు. అలాగే ప్రభుత్వంలో భాగమైన స్థానిక ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్, టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జీ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కూడా ధన్యవాదాలు తెలియజేశారు.

# స్మశాన సాధన యాత్రను విజయవంతం చేయండి

### స్మశాన యాత్ర కరపత్రాలను విడుదల చేసిన ఎస్సీ, ఎస్టీ జేఏసీ చెలమప్ప

కంబదూరు, మేజర్ న్యూస్ : స్మశాన సాధన యాత్ర వచ్చే నెల 5వ తేదీ నుండి ప్రారంభమై మార్చి 16వ తేదీ వరకు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కళ్యాణదుర్గం నుండి ప్రారంభమై అన్ని నియోజకవర్గాలను కలుపుతూ మార్చి 16వ తేదీన అనంతపురం కలెక్టరేట్ ముందురా ధర్నా కార్యక్రమానికి మరియు స్మశాన సాధన యాత్రకు బడుగు బలహీన వర్గాల వాళ్లందరూ కలిసి వచ్చి విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ, జేఏసీ తాలూకా అధ్యక్షుడు చెలమప్ప తెలియజేస్తూ ఇందులో భాగంగా నేడు స్మశాన స్థలాలు లేక పేద మధ్యతరగతి ప్రజలు శవాలని ఇంటి ముందర పెట్టుకొని ఏడవలసిన పరిస్థితి ఉంటుందని శవాలు కుళ్ళిపోయి దుర్వాసన వెదజల్లుతున్న హృదయపూర్వక దృశ్యాలు కనిపిస్తున్నాయని ఎంత అవసరమో ప్రతి ఒక్కరికి తెలిసి అని అంతటి అవసరాన్ని గుర్తించని ప్రభుత్వాలు అధికారులు మానవత్వం లేని గుడ్డి ప్రభుత్వాలు మనిషి చనిపోతే అక్కడికి వెళ్లడానికి దారి కల్పించలేని ప్రభుత్వాలు ఇంత అవసరమా ఉన్న స్మశాన తలాలను సమస్యలను పట్టించుకోలేకపోతె తిరుగుబాటు తప్పదని ఎస్సీ, ఎస్టీ, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకె హరి చేపట్టిన మసన సాధన యాత్రను విజయవంతం చేయడం కోసం ప్రాంతాలకు అతీతంగా స్మశాన వాటికల సాధన లక్ష్యంగా సాగుతున్న యాత్రలో భాగస్వాములు కావాలని కోరుతూ ప్రతి గ్రామంలోనూ స్మశాన వాటికలకు హద్దులు ఏర్పరిచి ఆన్లైన్లో నమోదు చేయాలని స్మశాన వాటికలకు కాంపౌండ్ వాల్ తో పాటు బోరు వేయించి కనీస వసతులు కల్పించాలని స్మశాన వాటికలు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్తో సాగుతున్న స్మశాన యాత్రను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరూ కలిసి



రావాలని పిలిపిస్తూ సోమవారం కళ్యాణదుర్గం పట్టణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందర ఎస్సీ, ఎస్టీ, జేఏసీ తాలూకా కమిటీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్మశాన సాధన యాత్ర కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, జేఏసీకి మద్దతుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కులాయప్ప మద్దతు పలుకుతూ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కుల్లాయప్ప, ఎస్సీ ఎస్టీ జేఏసీ కంబదూరు మండల అధ్యక్షులు కురాకులపల్లి గోపాల్, కళ్యాణదుర్గం జేఏసీ మండల అధ్యక్షులు మధు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఐదు కళ్ళు నాగార్జున, జేఏసీ నాయకులు జేఏసీ కుందుర్పి మండల కన్వీనర్ మారుతి, కంబదూరు జేఏసీ ప్రధాన కార్యదర్శి నరసింహులు, కంబదూర్ బాబు, మండల కార్యదర్శి తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ హరిబాబు, చాపల ప్రభాకర్, బెలుగుప్ప జేఏసీ కన్వీనర్ జేఏసీ నాయకులు గంగన్న, ఓబుల పతి, జేఏసీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వార్మింగ్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - ఏపీ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 17వ తేదీ నిర్వహించే వార్మింగ్ డే ను విజయవంతం చేయాలని ఏపీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం డివిజన్లోని ధర్మవరం రూరల్ అర్బన్ లోని రెసిడెన్షియల్ హాస్టల్ లను వారు సందర్శించారు. వార్మింగ్ డే పై సమీక్షను కూడా వారు నిర్వహించారు. సంబంధిత అధికారులు, సిబ్బంది ఏరియా హెల్త్ స్టాఫ్ అందరు కూడా మీ యొక్క హాస్టల్స్ ను సందర్శించి ఆల్బెండజోల్ టాబ్లెట్ ఇచ్చారా, అలాగే హాస్పిటల్ స్టాఫ్ టాబ్లెట్ ఎప్పుడు ఇచ్చారు, ఎలా మింగాలి అన్ని విషయాలు మీకు చెప్పారా రెసిడెన్షియల్ హాస్టల్ వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కేజీబీవీ స్కూల్ నందు పిల్లలకు నులిపురుగులు నివారణ కొరకు తెలిపే కార్యక్రమ వీడియోలు చూపించి అవగాహన కల్పించారు. ఆల్బెండజోల్ టాబ్లెట్ గురించి వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. ధర్మవరం రూరల్ పరిధిలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను, లక్ష్మీ చెన్నకేశవపురంలోని యశోద స్కూల్ లను సందర్శించడం సందర్శించారు. అక్కడ ఉన్న రెండు అంగన్వాడి సెంటర్లను సందర్శించి, ఆల్బెండజోల్ ప్రోగ్రాం గురించి వివరించారు. సాయి నగర్ లోని బాల సదన్ హాస్టల్ ను, కొత్తపేటలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చెన్నారెడ్డి,



రాజేష్, ధర్మరం అర్బన్ డాక్టర్లు, పన మలేరియా అసిస్టెంట్ లు, కమ్యూనిటీ ఆర్గనైజర్స్, ఏఎన్ఎంలు, ఆశ లు, అంగన్వాడి లు తదితరులు పాల్గొన్నారు.






# విద్యుత్ శాఖ ఎస్ఈగా శేషాద్రి శేఖర్ ఏడాది పూర్తి

## శుభాకాంక్షలు తెలిపిన విద్యుత్ శాఖ ఉద్యోగులు సిబ్బంది



అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖ అనంతపురం ఎస్ ఈ గా శేషాద్రి శేఖర్ ఏడాది నీ పూర్తి చేసుకున్నారు. అనంతపురం విద్యుత్ శాఖలో వివిధ స్థాయిలలో పనిచేసిన ఆయనకు ఆయన సేవలను గుర్తిస్తూ గత ఏడాది ఫిబ్రవరి 17వ తేదీన అనంతపురం జిల్లా ఎస్ ఈ గా నియమిస్తూ సీఎండీ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ ఈ గ తన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నిబద్ధతతో విద్యుత్ శాఖకు లాభాలను చేకూర్చే దిశగా అదే విధంగా ఉద్యోగులను వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా ఆయన తన ఏడాది కాలాన్ని అత్యంత విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయనకు విద్యుత్ శాఖ అధికార యంత్రాంగం ఉద్యోగులు సిబ్బంది ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నగరంలోని విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక సంబరాలను నిర్వహించేందుకు ఉద్యోగులు సిద్ధమయ్యారు.





# బడ్జెట్ లో క్రైస్తవులకు పెద్దపీట

## టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : స్థానిక వైయస్సార్ నగర్ ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం చర్చి లో ఈటె స్వామి దాసు మాట్లాడుతూ క్రైస్తవులకు ఈ బడ్జెట్ లో 125 కోట్లు రూపాయలు కేటాయించడం రాష్ట్రం లోని క్రైస్తవులు పాస్టర్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈటే స్వామి దాసు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో ఆలోచిస్తుందని దానికి నిదర్శనం శనివారం బడ్జెట్ క్రైస్తవులకు అధిక ప్రాధాన్యత కల్పించడమేన న్నారు . క్రైస్తవుల పుణ్యక్షేత్రం జెరూసలేము యాత్రకు 60 వేల రూపాయలు ఆర్థిక సహాయం, చర్చి నిర్మాణాలకు నిధులు కేటాయించడం . క్రైస్తవులు వ్యాపారం చేసుకొనుటకు స్వయం ఉపాధి కింద సబ్సిడీ లోన్స్ రెండు వేల మందికి 20 కోట్లు రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. 8427 మంది పాస్టర్స్ గౌరవ వేతనానికి ఈ సంవత్సరము 67 కోట్ల నిధులు ఈ బడ్జెట్ లో కేటాయించడం రెండు వేల మందికి ట్రైనింగ్ ప్రోగ్రామ్ కింద నిధులు కేటాయించడం క్రైస్తవులకు వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ కల్పించడానికి సి ఈ డి ఎం కు 3 కోట్ల 97 లక్షలు నిధులు ఇవ్వడం మొత్తం 125 కోట్లు బడ్జెట్ కేటాయించడం పై క్రైస్తవుల జీవితాల్లో వెలుగు నింపడమే అని ఈటె స్వామి దాసు తెలిపారు. కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ నగర అధ్యక్షులు శశికాంత్, రాయలసీమ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెవ ఎస్ కె కృపాదాసు, ఉపాధ్యక్షులు పాస్టర్ అంతోని, పాస్టర్ అది, పాస్టర్ వినయ్ పాస్టరమ్మా రావేకా, పాస్టర్ సులమతి,క్రిస్టియన్ సెల్ నాయకులు సతీష్ పాల్గొన్నారు.

# దేశవాళి పశువుల్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత





## - ఎమ్మెల్యే పరిటాల సునీత

### - బి. యాలేరులో పరిటాల ట్రస్ట్ ఆధ్వర్యంలో దేశవాళి ఎద్దులతో రాతి దూలం లాగుడు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :

దేశవాళి పశువులు ఇటీవల కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందని.. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేశవాళి రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఎద్దులతో ఈ పోటీలకు తరలివచ్చారు. పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన వారికి పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ముగింపు దశలో పోటీలను ఎమ్మెల్యే పరిటాల సునీత వీక్షించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు, రైతులు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. నాగ నందీశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పోటీలను వీక్షించారు. ఈ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా బహుమతుల ప్రదానం జరిగింది. మొదటి బహుమతి కర్నూలు జిల్లా జొన్నగిరి మండలంకి చెందిన అద్దంకి మస్తానీ యాదవ్ రూ. 30వేలు, 2వ బహుమతి విడపనకల్లు మండలం పెంచలపాడుకు చెందిన రాకెట్ల బీమ లింగప్పకు రూ 25వేలు, 3వ బహుమతి బొమ్మనహాళ్ మండలం లింగదాలకు చెందిన ఎర్రి స్వామికి రూ. 20వేలు, 4వ బహుమతి బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాల్ కు చెందిన బసన్నకు రూ. 15వేలు, 5వ బహుమతి ఉరవకొండ మండలం కౌకుంట్లకు చెందిన గాలి సీనప్పకు రూ. 10వేలు, 6వ బహుమతి వజ్రకరూరు మండలం ధర్మపురికి చెందిన అజిత్ కుమార్ కు 8వేలు, 7వ బహుమతి కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పులికొండ గ్రామానికి చెందిన మాధవరాజుకు 5వేలు, 8వ బహుమతి ఆత్మకూరు మండలం బి.యాలేరుకు చెందిన నాగరాజుకు 3వేల రూపాయల చొప్పున ప్రదానం చేశారు. పోటీల్లో పాల్గొన్న దేశవాళి ఎద్దుల యజమానులకు సన్మానం చేసి రెండు రాగి గ్లాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సాంప్రదాయ పోటీలు నిర్వహించడం వలన మంచి స్నేహపూర్వక వాతావరణం ఉంటుందన్నారు. అలాగే పశువుల పెంపకాన్ని ప్రోత్సహించినట్టు అవుతుందని తెలిపారు.

## గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్య రానివ్వద్దు

### మండల అధికారుల సమావేశంలోఎమ్మెల్యే సునీత

వేసవి కాలం నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గ్రామాల్లో ఎక్కడెక్కడ నీటి సమస్య ఉందని ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. రానున్న మూడు నెలల్లో ఎక్కడైన సమస్యలు వచ్చే అవకాశం ఉందా.. వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అంశాల గురించి చర్చించారు. జల జీవన్ మిషన్ నిధులతో పీఏబిఆర్ నుంచి చేపట్టిన తాగునీటి పైప్ లైన్, ట్యాంకుల నిర్మాణాల పనులు ఎక్కడివరకు వచ్చాయన్నది వివరాలు అడిగారు. అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల్లో నెలకొన్న తాగునీటి సమస్య గురించి అసెంబ్లీలో ప్రస్తావించామన్నారు. జల్ జీవన్ మిషన్ కింద చేసిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరామన్నారు. ఇందుకు సంబంధించిన మంత్రిని కూడా కలిసి నివేదిస్తామన్నారు. త్వరలోనే ఈ నిధులు వచ్చే అవకాశం ఉందని.. ఈ పనులు పూర్తి చేస్తే రెండు మండలాల్లో దాదాపు నీటి సమస్య ఉండదన్నారు. గ్రామాల వారిగా ఏమైనా పనులు పెండింగ్ లో ఉన్నాయా అన్నది కూడా ఒక నివేదిక సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే జరుగుతున్న సిసి రోడ్ల పనుల గురించి ఎంపీడీఓలనడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్దేశించిన గడువులోగా ఆ పనులు పూర్తి కావాలని ఆదేశించారు.



# కమల మల్లేశ్వరుడిని దర్శించుకున్న ముత్తినేని రాహుల్, శ్రీచరిత

## గంగ పూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని అల్లుడు రాహుల్ ఆదిత్య, కుమార్తె శ్రీచరిత







కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అత్యంత పురాతన శివాలయం శ్రీ కమల మల్లేశ్వర స్వామి ఆలయానికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కుమార్తె శ్రీచరిత, అల్లుడు ముత్తినేని రాహుల్ ఆదిత్యలు విచ్చేయగా కమిటీ సభ్యులు, వేద పండితులు స్వాగతం పలికి స్వామి వారి దర్శనం కల్పించగా వారు ప్రత్యేక పూజలు చేశారు. మహా శివరాత్రి పర్వదినం అనంతరం శ్రీ కమల మల్లేశ్వర స్వామి సన్నిధిలో గంగ పూజ చేసి స్వామి వారికి మొక్కులు చెల్లించుకోగా అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే మండల టిడిపి నాయకులు వారు శాలువా కప్పి వారిని సన్మానించారు. మహాశివరాత్రి ముగింపు రోజున అనేక మంది భక్తాదులతో కమల మల్లేశ్వర స్వామికి ఘనంగా గంగపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.



## గరుడచేడులో శివరాత్రి వేడుకలు

కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండలం గరుడచేడు గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలు అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని శివాలయం మరియు కొట్టూరు బసవేశ్వర స్వామి దేవాలయాల్లో భక్తి ఉత్సాహం వెల్లివిరిసింది. గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం శివాలయంలో కుంకుమార్చన, బిల్వార్చన, భజన కార్యక్రమాలు భక్తి భావంతో సాగాయి. భక్తుల శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. సోమవారం వేకువజామున ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి అభిషేకాలు చేపట్టారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రంలోని బళ్ళారి నుండి వచ్చిన భద్రకాళి, వీరభద్ర స్వామి వేషధారణ బృందం నంది కోళ్ల విన్యాసాలతో గ్రామంలో ఆకట్టుకునే ఊరేగింపు నిర్వహించింది. గంగాజలాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి శివాలయం మరియు కొట్టూరు బసవేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

### గజవాహనంపై విహరించిన బుగ్గ రామలింగేశ్వరుడు



తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 7వ రోజైన సోమవారం రాత్రి బుగ్గ రామలింగేశ్వరుడు గజవాహనంపై దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో దర్శించుకున్నారు. ముందుగా శివపార్వతులకు అర్చకులు తెల్లవారుజాము నుంచి అభిషేకాలు,అర్చనలు, నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేక పుష్పలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. వాహన సేవలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్, ఈవో రామాంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ పోస్టర్ల ఆవిష్కరణ..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 17వ తేదీ ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. అందుకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ సోమవారం తన కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఒకటి నుంచి 19 ఏళ్ల మధ్య వయసు గల పిల్లలకు ఈ మాత్రలు వేయించాలని పేర్కొన్నారు. భోజనం చేసిన అరగంట తర్వాత మాత్రలు వేసుకోవాలని, ఏవైనా కారణాలవల్ల 17వ తేదీ మాత్రలు తీసుకోలేకపోయిన వారు 24వ తేదీ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్టేట్ మోడల్ ఆఫీసర్ విజయ్, జనార్ధన్, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం ఆఫీసర్ సునీల్ పాల్గొన్నారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..





## బాలయ్య ఆధ్వర్యంలో లేపాక్షి ఉత్సవాలు నిర్వహిస్తాం : ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్రబాబు...

లేపాక్షి మేజర్ న్యూస్: శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా రెండవ రోజున రాత్రి జాగరణ రోజున సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి, ముఖ్యంగా స్థానికులకు అవకాశం కల్పించాలని, ఆలయ చైర్మన్ రామానందన్ స్థానిక విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల్లో అవకాశం కల్పించారు, దాదాపు నాలుగు గంటలసేపు స్థానికులకు అవకాశం కల్పించి విద్యార్థులచే డాన్స్ , కరాటే, స్థానిక బీసీ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు, శివ శంకర,పాటతో పాటు మరో మూడు పాటలకు డాన్స్ చేశారు, అదేవిధంగా హిందూపురానికి చెందిన విజయలక్ష్మి ఏకదంతాయ పాటతో పాటు మరికొన్ని చిన్నారులు డాన్స్ చేసి అందరినీ అలరించారు, వీరితోపాటు అనంతపురం, బెంగళూరు కు చెందిన దివ్య బృందం చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించారు, ఈ కార్యక్రమాలు జరిగిన తర్వాత సర్పంచ్ ఆదినారాయణ, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, పిఏ బాలాజీ, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప , కన్వీనర్ అభిలాష్, అధికార ప్రతినిధి ఆనంద్, జనసేన,బిజెపి, కన్వీనర్ బాలాజీ, నరసింహామూర్తిలకు చైర్మన్ రమానందన్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సురేంద్రబాబు మాట్లాడుతూ త్వరలో లేపాక్షి ఉత్సవాలు నిర్వహిస్తామని , గతంలో చేసిన లేపాక్షి ఉత్సవాలకు ప్రజల నుంచి ఎంతో ఆదరణ పొందామని తెలిపారు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో లేపాక్షి ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు , ఢీ షో వారిచే డాన్స్ కార్యక్రమాలు, ఆహా ఇండియన్ ఐడీల్ విన్నర్ పవన్ కళ్యాణ్ చే పాటలు , ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు చైర్మన్ రమానందన్ జ్ఞాపికలు, మేమెంటో, సర్టిఫికెట్లు అందించారు.



# అశ్వర్థ బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరిగాయి...

### - పాలకవర్గం నిర్వహణ సూపర్..
### - టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమ గా తాడిపత్రి నా లక్ష్యం
### - మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి, మేజర్ న్యూస్: అశ్వర్థ బ్రహ్మోత్సవాలు ఈసారి కని విని ఎరుగని రీతిలో బ్రహ్మాండంగా జరిగాయని మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. జేసీ సోమవారం తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పప్పూరు లో జరిగిన అశ్వర్థం బ్రహ్మోత్సవాలు అద్భుతంగా జరిగాయి అన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి నలువైపుల జిల్లాల నుండి, కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తరలి రావడం జరిగిందన్నారు. ఇంత అద్భుతంగా నిర్వహించడానికి సహకరించిన దేవాలయ పాలకవర్గానికి, పప్పూరు మండల నాయకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే

మరింత దేవాలయ అభివృద్ధికి 8 గదుల నిర్మాణానికి దాతలు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి దేవాలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగమే అశ్వర్థం క్షేత్రం అభివృద్ధి కోసం దాదాపు రూ.8 కోట్లు అభివృద్ధి నివేదికను టీటీడీ బోర్డు కు, అమరావతిలో దేవదాయ శాఖ కు పంపడం జరిగిందన్నారు. దీంతో టీటీడీ బోర్డు ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా నుండి అశ్వర్థ క్షేత్ర



పరిశీలనకు అధికారులు రావడం జరిగిందన్నారు. కనీసం రూ. 4 కోట్ల వరకు అయినా క్షేత్ర అభివృద్ధికి సాధించాలని ఎమ్మెల్యే పట్టు పడ్డారన్నారు. కనుక దాతలు ముందుకు రావాలని ప్రతి రూపాయి వృధా కాకుండా పరిరక్షణ జరుగుతుందన్నారు.

### టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమ గా తాడిపత్రి

టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమగా తాడిపత్రి నియోజకవర్గం తీర్చిదిద్దుతానని మున్సిపల్ చైర్మన్ జేసీ తెలిపారు. తాడిపత్రిని టూరిజం ప్రదేశంగా మార్చాలని ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అమరావతిలో కూడా చెప్పడం జరిగిందన్నారు. టూరిజం ప్రదేశంగా ఉన్న గండికోటకు అనుసంధానంగా సర్క్యూట్ చేయాలని ప్రయత్నం జరుగుతుందన్నారు. విల్ మేక్ తాడిపత్రి ఆఫ్ ఏ టెంపుల్ సిటీ రాయలసీమ గా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అన్నారు. తాడిపత్రి ప్రాంతానికి చుట్టుప్రక్కల ఉన్న దేవాలయాలు, మసీదులు,చర్చిలు అభివృద్ధి చెందడం జరుగుతుంద న్నారు. ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జేసీ పిలుపునిచ్చారు.

## కన్నుల పండుగగా ఈశ్వర రథోత్సవం..

### మారుమోగిన శివనామం.

### వేలాదిమంది భక్తులతో కనువిందు చేసిన రుద్రంపల్లి.

కుందుర్పి(మేజర్ న్యూస్) మండల పరిధిలోని రుద్రం పల్లిలో సోమవారం శివపార్వతుల రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ప్రతిసంవత్సరం ఆనవాయితీ గా జరిగే రథోత్సవంలో భాగం గా సోమవారం సాయంత్రం వందలాదిమంది భక్తులు దిక్కులు పేకటించేలా శివనామస్మరణతో రథోత్సవకార్యక్రమం ఘనంగా నిర్వహించారు.స్థానిక శివాలయం నుండి ప్రారంభ మైన రథోత్సవంలో స్వామి వారి మూల విరాట్ విగ్రహాల నుఉంచి ప్రధాన వీధులగుండా ఊరేగించారు. అనేక మంది ప్రజలు భక్తి శ్రద్ధల తో స్వామివారి రథంపై పండ్లు ఫలహారాలు పూలను విసిరి వారి మొక్కుబడిన తీర్చుకున్నారు.ఉదయం ఈశ్వరాలయంలో గణపతి పూజతో పాటు రుద్రా



భిషేకం, మహా రుద్రాభిషేకం లాంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈసందర్భం గా ఆలయాన్ని మిరమిట్లు గోలిపే విద్యుత్ కాంతులతో, రంగురంగులపూలతో శోభాయానంగా అలంకరించారు.రథోత్సవంలో ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా కుందుర్పిఎస్ఐ మహేష్ తనసిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# స్మశాన సాధన యాత్రను విజయవంతం చేయండి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** స్మశాన యాత్ర కరపత్రాలను విడుదల చేసిన ఎస్సీ ఎస్టీ జేఏసీ జేఏసీ చెలమప్ప మాట్లాడుతూ రేపు నెల 5వ తేదీ నుండి ప్రారంభమై మార్చి 16వ తేదీ వరకు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కళ్యాణ్ దుర్గం నుండి ప్రారంభమై అన్ని నియోజకవర్గాలను కలుపుతూ మార్చి 16వ తేదీన అనంతపురం కలెక్టరేట్ ముందురా ధర్నా కార్యక్రమనికి, స్మశాన సాధన యాత్రకు బడుగు బలహీన వర్గాల వాళ్లందరూ కలిసి వచ్చి విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షుడు. చెలమప్ప తెలియజేస్తూ ఇందులో భాగంగా సోమవారం స్మశాన స్థలాలు లేక పేద మధ్యతరగతి ప్రజలు శవాలని ఇంటి ముందర పెట్టుకొని ఏడవలసిన పరిస్థితి ఉంటుందని సవాలు కుళ్ళిపోయి దుర్వాసన వెదజల్లుతున్న హృదయపూర్వక దృశ్యాలు కనిపిస్తున్నాయని ఎంత అవసరమో ప్రతి ఒక్కరికి తెలిసి అని అంతటి అవసరాన్ని గుర్తించని ప్రభుత్వాలు అధికారులు మానవత్వం లేని గుడ్డి ప్రభుత్వాలు మనిషి చనిపోతే అక్కడికి వెళ్లడానికి దారి కల్పించలేని ప్రభుత్వాలు ఇంత అవసరమా ఉన్న స్మశాన తలాలను సమస్యలను పట్టించుకోలేకపోతె తిరుగుబాటు తప్పదని ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకె హరి చేపట్టిన మసన సాధన యాత్రను విజయవంతం చేయడం కోసం ప్రాంతాలకు అతీతంగా స్మశానవాటికల సాధన లక్ష్యంగా సాగుతున్న యాత్రలో భాగస్వాములు కావాలని కోరుతూ ప్రతి గ్రామంలోనూ స్మశానవాటికలకు హద్దులు ఏర్పరిచి ఆన్లైన్లో నమోదు చేయాలని స్మశాన వాటిక లకు కాంపౌండ్ వాల్ తో పాటు బోరు వేయించి కనీస వసతులు కల్పించాలని స్మశాన వాటికలు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్తో సాగుతున్న స్మశాన యాత్ర ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరూ కలిసి రావాలని పిలిపిస్తూ సోమవారం కళ్యాణ దుర్గం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందర ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకా కమిటీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్మశాన సాధన యాత్ర కరపత్రాలను విడుదల చేయడం జరిగింది



ఎస్సీ ఎస్టీ జేఏసీకి మద్దతుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కులాయప్ప మద్దతు పలుకుతూ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కుల్లాయప్ప ఎస్సీ ఎస్టీ జేఏసీకంబదూరు మండల అధ్యక్షులు కురాకులపల్లి గోపాల్ కళ్యాణదుర్గం జేఏసీ మండల అధ్యక్షులు మధు ఎమ్మార్పీఎస్ నాయకులు ఐదు కళ్ళు నాగార్జున జేఏసీ నాయకులు,జేఏసీ కుందుర్పి మండల కన్వీనర్ మారుతి, కంబదూరు జేఏసీ ప్రధాన కార్యదర్శి నరసింహులు కంబదూర్ బాబు,మండల కార్యదర్శి తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ హరిబాబు చాపల ప్రభాకర్ బెలుగుప్ప జేఏసీ కన్వీనర్ జేఏసీ నాయకులు గంగన్న,ఓబుల పత్తి జేఏసీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం

**పుట్లూరు,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 122 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఓబులేసు,మద్దిలేటి రెడ్డి,పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా తీర్థం పుచ్చుకున్న వాల్మీకి దివాకర్

### హర్షం వ్యక్తం చేసిన హలుకూరు కాంతరాజు

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హలకూరు గ్రామం నందు రాష్ట్ర వైకాపా బీసీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు నివాసం నందు కార్యకర్తలకు డిజిటల్లైజేషన్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా పార్టీలో చేరికపై చర్చ లో హలోకూరు కాంతరాజు ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కరుడుగట్టిన నాయకుడిగా పేరొందిన వాల్మీకి దివేకర్ ఆ పార్టీని వీడి వైకాపాలో చేరడం జరిగింది. ఆయనకు పార్టీ కండువా వేసి పార్టీలోకి సాగరంగా ఆహ్వానించారు. అనంతరం రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పరపల్లి శివన్న, మాజీ ఎంపీటీసీ నాగేంద్ర, నాగన్న,మాజీ సర్పంచ్ పేరు బండ ప్రసాద్,ఆటో తిప్పయ్య, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రామ్మూర్తి, ఈర మారప్ప, నాగరాజు, మంజు, రఘు, ఉదుగురు శంకర్, రంగప్ప, చిట్నడుగు రాజేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్డీటీ పరిరక్షణ కోసం దశల వారి ఉద్యమాలకు సిద్ధం

### – అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్డీటీ కి ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ సాధించుకోవడమే లక్ష్యంగా దశల వారి ఉద్యమాలకు.. సిద్ధం కావాలని ఆర్ డి టి అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న ఫాదర్ విన్సెంట్ టెర్రర్ విగ్రహం విగ్రహం వద్ద.. పలు సంఘాల నాయకులతో కలిసి. ఆర్డిటికి ఎఫ్ సి ఆర్ ఏ వెంటనే రెన్యువల్ చేయాలని నినాదాలు చేశారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ఏ రెన్యువల్ అంశంపై నిర్లక్ష్యాన్ని పూర్తిగా తప్పుపట్టారు.ఆర్డీటీని కాపాడుకోవడం లక్ష్యంగా మంగళవారం కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాడానికి ఉదయం 10 గంటలకు క్లాక్ టవర్ సెంటర్ కి కుల,మత పార్టీలకతీతంగా ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. ఉమ్మడి జిల్లాతో పాటు కర్నూల్, తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు అన్ని రంగాల్లోనూ సేవలు చేయడంతో ఎంతో అభివృద్ధి చెందారన్నారు. ముఖ్యంగా వైద్యం,విద్య సేవలు మరువలేమన్నారు. ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ చేయాలని ఇప్పటికే కుల,ప్రజా సంఘాలు రాజకీయ,వామ పక్ష పార్టీలు ప్రజాస్వామిక అభ్యుదయవాదులు ఆర్డిటి అభిమానులు వివిధ రకాలుగా పోరాటాలు చేశారని అయినప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో చలనం లేకపోయిందన్నారు.ఆర్డీటీని దూరం చేస్తే పేద ప్రజల్లో ఉద్యమ తీవ్రత పెరిగి కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత తప్పదని, వెంటనే స్పందించి రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు,ఐ ఐ ఎం భాష,బేడ బుడగ జంగం శిరీషాల అంజి,దివ్యాంగుల హక్కుల పోరాట సమితి హరినాథ్ రెడ్డి,సంపత్ కుమార్,నవయువ సమాఖ్య విశ్వనాథ్,రాయలసీమ విద్యావంతులు వేదిక వెంకటేష్,గ్రామీణ పేదల సంఘం ఓబులేసు జేఏసీ నాయకులు ఓబులేసు,సూర్యనారాయణ,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## సిద్దేశ్వర కాలనీ అభివృద్ధి పై దృష్టి సారించండి

### మున్సిపల్ కమిషనర్‌కు సీపీఎం నాయకుల విన్నపం



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలోని 30 వ వార్డు పరిధిలోగల సిద్దేశ్వర కాలనీ అభివృద్ధి పై దృష్టి సారించాలని కాలనీ వాసులతో కలిసి సీపీఎం నాయకులు మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి కి సోమవారం విన్నవించారు. కాలనీ ఏర్పడి 30 సంవత్సరాలు కావస్తున్న ఈ కాలనీలో నేటికీ సిసి రోడ్లు, మురికి కాలువలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వాపోయారు. కనీసం అత్యవసర సమయాల్లో ఆ కాలనీలోకి ఆటోలు కూడా రాలేనటువంటి పరిస్థితి దాపురించిందని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. గతంలో కూడా అనేకసార్లు మా కాలనీలో సీసీ రోడ్లు మురికి కాలువలు ఏర్పాటు చేయాలని వినతి పత్రాలను అందజేశామని, అయితే ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు మారుతున్నారు తప్ప మా కాలనీలో ఇప్పటివరకు సీసీ రోడ్డు, మురికి కాలువలను ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి కాలనీలో సీసీ రోడ్లు, మురికి కాలువలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కూడా మా కాలనీ అభివృద్ధి కి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు తిమ్మరాజు తో పాటు కాలనీవాసులు రత్నమ్మ, రాజమ్మ, రేణుకమ్మ, రాజు, నాగరాజు, చాంద్ భాష , సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ఎస్ నేత టీఎం రమేష్ హత్య కేసులో ఫాస్ట్ ట్రాక్ కోర్టు వెంటనే ఏర్పాటు చేయాలి

### ఈనెల 18న చలో విజయవాడకు తరలిరండి

### ఎమ్మార్పీఎస్ఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు కోయిలదిన్నె చలపతి పిలుపు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లాకు చెందిన ఎంఆర్పిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎమ్ రమేష్ దారుణ హత్య కేసులో.. నిందితులను కఠినంగా శిక్షించాలని.. ఫాస్ట్ ట్రాక్కోర్టును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఈనెల 18న.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ ఆధ్వర్యంలో చేపడుతున్న చలో విజయవాడ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని అనంతపురం జిల్లా అధ్యక్షులు కోయిలదిన్నె చలపతి సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ఎస్ నేత రమేష్ రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక సొంత గ్రామమైన బొందిమడుగుల గ్రామంలో కొంతమంది అగ్రవర్ణ కులాలు వారు.. కుట్ర పని హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టి యం రమేష్ హత్య చేసిన నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి.. విచారణ జరిపి.. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రమేష్ కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సాయం అందించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలన్నారు. ఆ కుటుంబానికి పోలీస్ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లపై అన్ని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 18న విజయవాడలో చేపడుతున్న ధర్నాకు పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా దళితులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోయిలదిన్నె చలపతి కోరారు.

## ఎమ్మెల్యే కందికుంట పరామర్శ

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కే.పూలకుంట, జోగన్నపేట గ్రామాల్లో అనారోగ్యంతో టిడిపి నాయకులు మృతి చెందారు. కన్వీనర్ రాజశేఖర్ బాబు ద్వారా సమాచారం అందుకున్న కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మృతుల నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు పరామర్శించి భౌతిక ఖాయా లపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానన్నారు.కె. పూలకుంట టిడిపి నాయకులు జిగ్గిరి ఉత్తప్ప మనవడు మనవరాలు విద్యా బాధ్యత పూర్తిగా తమదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులున్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు

**తనకల్లు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ శివ సాయి కళ్యాణ మండపంలో విజయనగర సామ్రాజ్య మహారాజు శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. బలిజ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నాయకులు, బలిజ కులస్తులు ఘన నివాళు లర్పించారు. సభా ప్రాంగణం "జై శ్రీకృష్ణదేవరాయ" నినాదాలతో మార్మోగి ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దూరదృష్టి గల పరిపాలకుడిగా, ప్రజాహితాన్ని లక్ష్యంగా పెట్టుకున్న మహానుభావుడిగా శ్రీకృష్ణదేవరాయలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. కర్ణాటక..ఆంధ్ర ప్రాంతాల అభివృద్ధికి బలమైన పునాది వేసి వ్యవసాయం, వాణిజ్యం, నీటిపారుదల, సైనిక పరిపాలన రంగాల్లో విశిష్ట సంస్కరణలు చేపట్టిన రాజుగా ఆయనకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆయన పాలన ముగిసి వందల ఏళ్లు గడిచినా అభివృద్ధి దిశగా చూపిన మార్గదర్శకత్వం నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. తెలుగు సాహిత్య వికాసానికి ఆయన అందించిన ప్రోత్సాహం అపూర్వమని, అష్టదిగ్గజాలను పోషించి తెలుగు భాషకు విశిష్ట గౌరవం తీసుకొచ్చారని గుర్తుచేశారు. కళలు, సంస్కృతి, సాహిత్య రంగాల్లో ఆయన చూపిన ఆదరణ భారత చరిత్రలో స్వర్ణయుగంగా నిలిచిం దని వివరించారు. యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని, సమాజ అభ్యున్నతి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కొక్కంటి క్రాస్‌లో శ్రీకృష్ణదే వరాయలు విగ్రహం ఏర్పాటు చేయాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సభలో తెలియజేశారు. కార్యక్రమం అనంతరం స్నేహసమ్మే ళనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి పెద్ద వీరయ్య, యూత్ అధ్యక్షుడు కృష్ణతేజ, నియోజకవర్గ అధ్యక్షుడు కొండామల్లికార్జున, నల్ల చెరువు అధ్యక్షుడు చంద్ర, మాజీ జెడ్పిటిసి రవీంద్ర, ఎంపీటీసీలు రమణ, ఆదినారాయణ, సనత్ కుమార్, కొట్టు అశ్వర్ధ కుమార్, వందేమాతరం టీం బాగేపల్లి అశోక్, పీజీ మల్లికార్జున, పలవర శ్రీనివాసులు, విజయ్ కుమార్ వెంకట నారాయణ, లక్ష్మీప్రసాద్, నరేష్, వెంకట రమణ, శ్రీనివాసులు నాగరాజు నాగముని లక్ష్మన్న దామోదర శ్రీనివాసులు రమేష్, బలిజ కులస్తులు పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీ కృష్ణదేవరాయల జయంతి వేడుకలు

**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో శ్రీ కృష్ణదేవరాయల విగ్రహ ప్రాంగణంలో సోమవారం 537వ జయంతి ఉత్సవాలు రాయలసీమ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న బలిజ సంఘం నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున హాజరై శ్రీ కృష్ణదేవరాయల విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాయలసీమకు కీర్తిప్రదాతైన శ్రీకృష్ణదేవరాయలకు తగిన గౌరవం కల్పించాలని పేర్కొన్నారు. అలాగే మండలంలో బలిజల కోసం కాపు భవన్ నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు, ఆ నలుగురు ట్రస్టు నిర్వాహకులు రమణ, ఏవి రమణ, అగ్గి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## హిందూపురంలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయ జయంతి వేడుకలు

**హిందూపురం మేజర్ న్యూస్:** శ్రీకృష్ణదేవరాయ జయంతి సందర్భంగా హిందూపురం పట్టణంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి బలిజ సంఘం నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర బాబు, బాలాజీ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ నగర సామ్రాజ్యాన్ని పాలించిన అత్యంత ప్రసిద్ధ తుళువ రాజ వంశపు చక్రవర్తి. ఆయన కాలంలో సామ్రాజ్యం కళలు, సాహిత్యం, సైనిక విస్తరణలో ఉన్నత స్థితికి చేరింది. సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా, తెలుగు సాహిత్యాన్ని ప్రోత్సహిస్తూ, స్వయంగా కవి, పండితుడు కావడం వల్ల ఆయనకు ఆంధ్రభోజ అనే బిరుదు ఉంది. తెలుగులో ఆముక్తమాల్యద (గోదాదేవి కథ) రచించారు. సంస్కృతంలో జాంబవతీ కళ్యాణము, మదాలసా చరితము వంటి గ్రంథాలు రచించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు, కౌన్సిలర్లు, టీడీపీ పట్టణ కన్వీనర్ ప్రెసిడెంట్, మండల కన్వీనర్ ఎన్.వికే రాము, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనహళ్లి ఆనంద్, హజ్ కమిటీ డైమండ్ బాబా, టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు, మంగేష్, అమర్, బాచి, లీగల్ సెల్ శివశంకర్, రామాంజనేయులు, పవన్ ,అమీన్, అశ్వర్థ నారాయణ, శివానంద తదితర నాయకులు పాల్గొన్నారు.




## పీహెచ్సీ ని తనిఖీ చేసిన జాయింట్ డైరెక్టర్

**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్:** చిలమత్తూరు పీహెచ్సీ ని ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి జనార్ధన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఆయన పీహెచ్సీ కి చేరుకొని ఎన్డీడీ కార్యక్రమం అమలులో భాగంగా వైద్యాధికారి డా. లావణ్యతో మాట్లాడారు. అల్బెండజోల్ మాత్రల స్టాక్ రిజిస్టర్, నిల్వలను తనిఖీ చేశారు. అదేవిధంగా మండలంలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీలు, కొందరు ఉద్యోగులు ఆప్షనల్ హాలిడే నేపథ్యంలో అందుబాటులో లేకపోవడానికి ఆయన గుర్తించి అలా ఎలా తీసుకుంటారని, వైద్య సేవల అంశంలో నిర్లక్ష్యంగా ఉండకూడదని తెలిపారు. అనంతరం మాత్రల దోసేజ్, పిల్లల కడుపులో పురుగుల నివారణ అంశంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్య సిబ్బందికి సూచించినట్టు తెలిపారు. అనంతరం ఆయన టేకులోడు సీహెచ్సీ ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్యురాలు రోజా, ఎఎన్ఎం లు పాల్గొన్నారు.



## గట్టి బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీసులు

**లేపాక్షి మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పండుగ పురస్కరించుకుని శివపార్వతుల బ్రహ్మ రథోత్సవ సందర్భంగా లేపాక్షి లో జరిగిన రథోత్సవం కు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు దాదాపు 100 మంది దాకా పోలీసులు పాల్గొన్నారు. డీఎస్పీ మహేష్ నేతృత్వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. డి.ఎస్.పి తో పాటు సీఐ జనార్దన్ , ఎస్సై నరేంద్ర, సుధాకర్ యాదవ్ లు , కానిస్టేబుల్ పాల్గొన్నారు.



## రథోత్సవం లో హైదరాబాద్ వారిచే కోలాట...

**లేపాక్షి మేజర్ న్యూస్:** శివరాత్రి బ్రహ్మరథోత్సవం లేపాక్షి లో వైభవంగా సాగింది. ఈ రథోత్సవం ముందు భాగంలో హైదరాబాద్ వెంకట అన్నమాచార్య ట్రస్ట్ వారు కోలాట నిర్వహించారు , వారు బ్రహ్మరథోత్సవం జరుగు ముందు కోలాట కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది , దాదాపు 20 నిమిషాల పాటు ఈ కార్యక్రమం సాగింది, ఈ కార్యక్రమం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది.



## రుద్రంపల్లి రథోత్సవంలో మాజీఎంపీ రంగయ్య.

స్వాగతం పలికిన వైసిపి నాయకులు.



**కుందుర్పి( మేజర్ న్యూస్):** మండల పరిధిలోని రుద్రం పల్లి గ్రామంలో సోమవారం జరిగిన ఈశ్వర్ స్వామి రథోత్సవ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణ దుర్గం వైసీపీ సమన్వయకర్త తలారిరంగయ్య పాల్గొన్నారు. స్థానిక వైసిపి నాయకులు ఆహ్వానం మేరకు విచ్చేసిన రంగయ్య ఈశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ హనుమంతరాయ దు,ఉపాధ్యక్షులు మరం భీమప్ప వైస్ ఎంపీపీ భీశిరెడ్డి, వైసీపీ మాజీ కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, స్థానిక వైసిపి నాయకులు విజయ్ కుమార్,బొమ్మలింగ,ఉలిగప్ప,తిప్పేస్వామి,సుబ్బారాయుడు,శ్రీనివాసులు, గురం లింగప్ప అనేకమంది వైసీపీ నాయకులు,కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణదేవరాయల జయంతి వేడుకలు.

**మడకశిర, మేజర్ న్యూస్ :** ఆదర్శ పాలకుడిగా శ్రీకృష్ణదేవరాయలు చరిత్రలో నిలిచారని బలిజ సంఘం పెద్దలు, యువత, నాయకులు పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయల జయంతి పురస్కరించుకుని సోమవారం స్థానిక పట్టణంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల కళ్యాణ మండపంలో జయంతి వేడుకలను బలిజ సంఘం కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుతగా శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి వారు పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ సందర్భంగా బలిజ పెద్దలు మాట్లాడుతూ :- శ్రీకృష్ణదేవరాయల జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారకంగా నిర్వహించాలని కోరారు. రాయల పాలన గురించి వారు క్షుణ్ణంగా వివరించారు. దేశభాషలందు తెలుగు లెస్స అని మన మాతృభాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఆంధ్రభోజుడు. శ్రీకృష్ణదేవరాయలు అని వారు పేర్కొన్నారు.. దేశంలోనే రత్నాలు రాసులుగా పోసి అమ్మినటువంటి ఘన చరిత్ర కేవలం శ్రీకృష్ణదేవరాయల వారికే దక్కిందన్నారు. శ్రీకృష్ణదేవరాయల పాలనలో చెరువులు, కుంటలను తవ్వించడం, కాల్వల నిర్మాణం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించి దక్షిణ భారత దేశంలో కరువు లేకుండా చేసిన గొప్ప రాజు కృష్ణదేవరాయలు అని వారు కొనియాడారు. ఆయన కాలం నాటి దేవాలయాలు, పురాతన కట్టడాలు నేటికీ చెక్కుచెదరకుండా దేవాలయాలు ఉన్నాయి కనుకనే నేటికీ గొప్ప పరిపాలనాదక్షుడిగా ప్రపంచ చరిత్రలో ఆయన చిరస్థాయిగా నిలిచారన్నారు. .త్వరలోనే పట్టణంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు..ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు..యువత. మహిళలు.తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలను రాష్ట్ర పండుగల చేయాలి..

### అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

### అభినందనలు తెలిపిన ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్



**అనంతపురం మేజర్ న్యూస్:** ఆంధ్రభోజుడు.. ఆదర్శ పురుషుడు.. సర్వోత్తమ పరిపాలకుడు.. శ్రీకృష్ణదేవరాయ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం పండుగల నిర్వహించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర శాసనసభలో ప్రస్తావించటాన్ని స్వాగతిస్తున్నామని రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని కలిసి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. శ్రీకృష్ణదేవరాయలు పరిపాలన విధానం, ముందుచూపు అందరికీ ఆదర్శనీయమన్నారు. అలాంటి మహనీయుని జయంతి వేడుకలను రాష్ట్ర పండుగల నిర్వహిస్తే.. ఎంతో శుభ పరిణామం అవుతుందని పత్తి చంద్రశేఖర్ అన్నారు.

## " గుంతకల్లు మీదుగా భారీగా

### కొత్త జె సి బిల రవాణా...! "



**గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్:** గుంతకల్లు రైల్వే జంక్షన్ మీదుగా హర్యానాలోని ఫరీదాబాద్ జిల్లా,బల్లాభ్ ఘర్ నుండి కర్ణాటకలోని బెంగళూరు రూరల్ జిల్లా పరిధిలో ఉన్న దొడ్డబళ్ళాపూర్ కు డిబియు ప్రత్యేక గూడ్స్ రైలులో జెసిబి యాజమాన్యం రవాణా చేసింది. నిర్మాణాలు, త్రవ్వకాలలో ప్రధానంగా ఉపయోగించే ఆధునిక యాంత్రిక పరికరాలతో కొత్తగా రూపొందించిన జెసిబి యంత్రాలను డిల్లీ సమీపంలోని ముఖ్యపరిశ్రమల కేంద్రమైన హర్యానాలోని ఫరీదాబాద్ జిల్లా, బల్లాభ్ ఘర్ నుండి కర్ణాటక బెంగళూరు రూరల్ జిల్లా పరిధిలోని దొడ్డబళ్ళాపూర్ కు 32 హాఫ్ వ్యాగన్ లలో ఒక్కో వ్యాగన్ లో మూడేసి చొప్పున మొత్తం 32 హాఫ్ వ్యాగన్ లలో 96 జెసిబి యంత్రాలను తీసుకెళ్తున్న డిబియు ప్రత్యేక రైలు సోమవారం సాయంత్రం గుంతకల్లు రైల్వే స్టేషన్ మీదుగా వెళ్ళింది. ఈరైలు గుంతకల్లు రైల్వే స్టేషన్ లో ఆగిన సమయంలో స్టేషన్ లో ఉన్న ఔత్సాహికులకులైన ప్రయాణీకులు నూతన జెసిబి యంత్రాల ప్రత్యేక రైలును చూస్తూ తన్మయం చెందారు..

## సొసైటీ సింగిల్ విండోకు అధ్యక్షునిగా వడ్డి శ్రీనివాసరెడ్డి







**తాడిమర్రి మేజర్ న్యూస్ ;** స్థానిక సొసైటీ సింగిల్ విండోకు నూతన అధ్యక్షుడు డైరెక్టర్ల నియామకం జరిగినట్లు సంఘం సీఈవో దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు. సీఈవో దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం, సొసైటీ సింగిల్ విండో అధ్యక్షుడిగా వడ్డీ శ్రీనివాస రెడ్డి కునుకుంట్లను నియమించగా, డైరెక్టర్లుగా ఆకులేటి లక్ష్మీనారాయణ, మరువపల్లి , అనుగుత్తి రమణ, పిన్నదరిని నియమించినట్లు తెలిపారు. ఈ నియామకాలు సంస్థ అభివృద్ధి దిశగా కీలక మలుపు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా బాధ్యతలు చెప్పట్టనున్న అధ్యక్షుడు వడ్డీ శ్రీనివాస రెడ్డి కునుకుంట్ల మాట్లాడుతూ, రైతులు మరియు సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పారు. పారదర్శకత, సమర్ధవంతమైన పాలన, ఆర్థిక క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.డైరెక్టర్లు కూడా తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ సొసైటీ పురోగతికి కృషి చేస్తామని తెలిపారు. సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.

# భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా బ్రహ్మరథోత్సవం

### బ్రహ్మారథోత్సవంలో డ్రోన్ తో ప్రత్యేక నిఘా... జిల్లా ఎస్పీ ఆదేశాలతో శాంతి భద్రతల పరిరక్షణ

**హిందూపురం మేజర్ న్యూస్:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా లేపాక్షి లోని దుర్గ వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో సోమవారం రథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రథోత్సవాన్ని తిలకించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో, శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలతో పోలీస్ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రథం వెళ్లే ప్రాంతాలు , ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు తదితర సున్నిత ప్రాంతాలపై డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయబడింది. రథోత్సవ సమయంలో గుంపుల నియంత్రణ, ట్రాఫిక్ సజావుగా సాగడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలను తక్షణమే గుర్తించి చర్యలు తీసుకునే ఉద్దేశంతో ఈ డ్రోన్ నిఘాను ఉపయోగించారు. హిందూపురం డిఎస్పి కేవీ మహేష్ పర్యవేక్షణ లో సిఐలు జనార్ధన్, ఆంజనేయులు, కరీం, సురేష్ , ఎస్సైలు సిబ్బందితో ప్రత్యేక పోలీస్ బందోబస్తు, మహిళా పోలీస్ సిబ్బంది, మోహరించారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా రథోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## కమ్యూనిస్టు నాయకుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### – జిల్లా ఎస్పీకి బిజెపి నాయకుల వినతి

**అనంతపురం రూరల్ మెజర్ న్యూస్ :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పేరుతో.. ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన కమ్యూనిస్టు ప్రజా సంఘాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకు జిల్లా బిజెపి నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు ప్రజా సంఘాలు చేపట్టారని, సమ్మె రోజు పని మానేసి ప్రభుత్వంపై నిరసన తెలియజేయడం సమ్మె ఉద్దేశం అన్నారు. అయితే ఆరోజు కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు రహదారులు, రోడ్డులను అడ్డగించి ఊరేగింపులు చేసి ప్రజలను ఇబ్బంది చేశారని, కళ్యాణ దుర్గం పట్టణంలో ప్రధాని మోడీ శవయాత్ర నిర్వహించి ఊరేగించారని, ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. 30 యాక్ట్ అమలులో ఉన్న ఊరేగింపులు ఎలా చేస్తారని, అక్కడ సిఐ,ఎస్ఐ ల పై చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు. ప్రధాని మోడీ శవ యాత్ర నిర్వహించిన కమ్యూనిస్టు నాయకుల పై నాన్ బైలబుల్ కేసులు పెట్టి.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫైల్ ఆఫీస్ నుండి మాయం చేసిన విఆర్ఓ పై చర్యలేవి



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బోడిగాని దొడ్డి(రోటరీ పురం) విఆర్ఓ గా విధులు నిర్వహిస్తూ ఫైల్ మాయం చేసిన వీఆర్వో శ్రీనివాసులపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘం నాయకులు చిన్న ఆంజనేయులు సోమవారం తహసిల్దార్ కు శ్రీధర్ మూర్తికి వినతి పత్రం అందజేసి ఫిర్యాదు చేశాడు. బోడిగాని దొడ్డికి సంబంధించి అసైన్మెంట్ పొలానికి చెందిన సర్వే నెంబర్ 19–బి /1 – ఐదు ఎకరాల పొలం కి సంబంధించి 1988లో డి పట్టాను మంజూరు చేశారు. అయితే గతంలో పనిచేసిన వీఆర్వో శ్రీనివాసులు కార్యాలయంలో ఉన్న ఫైల్ నుమాయం చేసి పొలానికి సంబంధించిన రైతులును ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఈ వీఆర్వో చేసిన అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించే విధంగా కలెక్టర్ ను కోరుతామని దళిత సంఘం నాయకుడు చిన్న ఆంజనేయులు తెలిపారు. దళితులకు ద్రోహం చేసిన వీఆర్వో శ్రీనివాసులపై రెవిన్యూ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను కోరారు.

## సేవాగడ్ ట్రస్ట్ చైర్మన్ కొర్ర జగన్నాధ రావుకు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సన్మానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన సేవా గడ్ ట్రస్ట్ చైర్మన్ కొర్ర జగన్నాథరావును సోమవారం గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గర్మా మల్లికార్జున నాయక్, అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్. ఆంజనేయులు నాయక్, విశ్వనాద్ నాయక్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలకు ఇతర రాష్ట్రాల నుండి తరలివచ్చిన బంజారా ముద్దుబిడ్డలకు ఉద్యోగస్తులకు, సేవాలాల్ భక్తులకు విద్యార్థులకు, మహిళలకు,రాజకీయ పార్టీలకు అతీతంగా వేలాదిమంది బంజారాలను వచ్చి విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్క బంజారా బిడ్డలకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు ఇలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసిన ట్రస్టు చైర్మన్, సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో బంజారాల హక్కుల కోసం బంజారాలంతా సంఘటితం కావాలని ఆయన పిలుపునిచ్చారు .ప్రతి ఏటా నిర్వహించే సంత్ శ్రీ మహారాజ్ ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అశ్వర్ధ నాయక్, రవీంద్ర నాయక్ ,బాలాజీ నాయక్, కళాశ్రీ బిచ్చు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ఎస్ ఎస్‌కు శ్రీకృష్ణదేవరాయ సేవా రత్న జాతీయ పురస్కారం

**గార్లదిన్నె మేజర్ న్యూస్:** పరిధిలోని బ్రహ్మంగారి మఠం తోటపల్లి గ్రామంలోని శ్రీ అచలానంద ఆశ్రమంలో ఘనంగా రాయల జాతీయ మహాకవి సమ్మేళనం మరియు శ్రీకృష్ణదేవరాయ సేవారత్న జాతీయ పురస్కార ప్రధాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ శ్రీ అల్లం రంగనాయకులు,





అధ్యక్షులు శ్రీ బొల్లు రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సభకు మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ ఎన్ తులసి రెడ్డి, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి శ్రీ ఒంటెరు శ్రీనివాసులు రెడ్డి, అలాగే విరజానంద స్వామి తదితర విశిష్ట అతిథులు హాజరయ్యారు. కవుల సమక్షంలో స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ఎస్ ఎస్‌కు శ్రీకృష్ణదేవరాయ సేవారత్న జాతీయ పురస్కారం అందజేయబడింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ మాట్లాడుతూ, భవిష్యత్తులో దేశీయ గోవుల స్వచ్ఛమైన గోమూత్రానికి పాలకంటే అధిక ధర లభించే అవకాశముందని తెలిపారు. ప్రస్తుతం తన పరిశోధనలో భాగంగా దేశీయ గోమూత్రంతో తయారు చేస్తున్న ఔషధాలు వ్యవసాయ రంగంలో మంచి ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో గోమూత్రం ఆధారంగా మరిన్ని వ్యవసాయ మరియు పర్యావరణ అనుకూల ఔషధాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా, డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ రచించిన “చీని, బత్తాయి, నిమ్మ” పుస్తకాన్ని వేదికపై ఉన్న ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# అన్న ప్రసాదం పంపిణీ చేసిన వైసిపి నాయకులు...



**లేపాక్షి మేజర్ న్యూస్ :** శివరాత్రి బ్రహ్మ రథోత్సవంలో భాగంగా లేపాక్షి మండల వైసీపీ కన్వీనర్ నిసార్, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, ఇతర నాయకులు అన్న ప్రసాదం పంపిణీ చేశారు, అదేవిధంగా మజ్జిగ, వాటర్ బాటిల్లు ప్రజలకు అందించారు, ప్రజల వివిధ ప్రాంతాల నుండి రథోత్సవం కి వస్తుంటారని కావున తమ వంతు గా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు, ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# యువరైతు అకస్మిక మృతి..



**కూడేరు మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని కమ్మూరు గ్రామం యందు దళిత రైతు పెన్నోబులప్ప గుండె నొప్పి తో ఆకస్మికంగా మృతి చెందాడు. బంధుమిత్రులు కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లగా, అక్కడ నుండి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోగా అప్పుడే ఆయన మరణించినట్లు డాక్టర్లు తెలియజేశారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతిని భార్య కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు, మృతిని పెద్ద కుమార్తె వివాహం ఒక్క వారం రోజుల్లో ఉండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ఆయన మరణించడం వలన ఆ కుటుంబం దిక్కులేని స్థితిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న కమ్మూరు గ్రామపంచాయతీ సర్పంచ్ ఇక్కులూరి చిన్న రంగారెడ్డి వారి నివాసమునకు వెళ్లి మృతిని భార్య పిల్లలను బంధుమిత్రులను అడిగి విషయం తెలుసుకున్నారు. అలాగే సర్పంచ్ రంగారెడ్డి దానకాండమును ఖర్చుగా 5000 రూపాయలు మృతిని భార్యకు అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎం ఆర్ పి ఎస్ నాయకులు మండల అధ్యక్షులు విజయ్, మండల ఉపాధ్యక్షులు రాము ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబం అయినా పెన్నోబులప్ప కుటుంబాన్ని ఆర్థిక సహాయంతో ఆదుకోవాలని ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లవాడు వారికి సంతానముగా ఉన్నారని. పెద్ద కూతురు కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయంగా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఆదుకొని సహాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు..

# శివనామ స్మరణతో హోరెత్తిన బసవనపల్లి శివాలయం....

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** హిందూపురం మండలం కిరికెర పంచాయతీ బసవన్నపల్లి శివాలయం మహా శివరాత్రి సందర్భంగా భక్తులతో నిండిపోతూ ఆధ్యాత్మిక కేంద్రముగా మారింది. నర్మదా నదిలో లభించే పవిత్ర రాళ్లతో నిర్మించిన శివలింగాన్ని దర్శించేందుకు పలు జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. బెంగళూరు రోడ్డుపై ఉన్న



ఈ ఆలయం అరుదైన నిర్మాణ శైలితో ప్రత్యేక గుర్తింపు పొందింది. నర్మదా రాతితో రూపొందించిన శివలింగం అత్యంత పవిత్రమైనదిగా భావిస్తూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో 125 అడుగుల ఎత్తైన మహా శివుడి విగ్రహం, వందలాది శివలింగాలు భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తున్నాయి. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ముఖ్యంగా శివరాత్రి మరియు ఇతర పవిత్ర దినాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనానికి వస్తుండటంతో ఆలయం సందడిగా మారుతోందనీ స్థానిక ప్రజలు కూడా ఆలయ అభివృద్ధికి సహకరిస్తూ, పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రశాంతమైన వాతావరణం, ఆధ్యాత్మిక చైతన్యం కలిసివచ్చి ఈ ఆలయాన్ని భక్తులకు విశేష



ఆకర్షణగా నిలబెడుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తాదులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, జై చంద్ర రెడ్డి ,హనుమంత రాయప్ప ,సత్యనారాయణ రెడ్డి ,మదన్ మోహన్ రెడ్డి, నారాయణప్ప ,చంద్రారెడ్డి, ప్రసాద్, వెంకటేష్ రెడ్డి హనుమంతు ,బసప్ప పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

# కళ్యాణోత్సవం విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు...

బండారు లీలావతి,రవికుమార్

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని అతి పురాతనమైన భవాని,శంకరుల దేవాలయంలో నిర్వహించిన శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలని టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి,బండారు రవికుమార్ తెలియజేశారు.ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాలతో శివాలయంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణోత్సవానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కళ్యాణోత్సవానికి కష్టపడి పనిచేసిన ఆలయ కమిటి సభ్యులకు, శివపార్వతుల భక్తాదులకు మరియు శింగనమల గ్రామ మరియు మండల ప్రజలకు టిడిపి నాయకులకు,కార్యకర్తలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కళ్యాణ



మహోత్సవంలో అన్నదాన కార్యక్రమం చేపట్టిన శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులకు మరియు కళ్యాణోత్సవంలో డెకరేషన్ లైటింగ్ తో స్వామివారికి ప్రత్యేక కళ తెచ్చిన రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్య నిర్వహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి మరియు వారి కుటుంబ సభ్యులకు మరియు స్వాములోరి ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలు రాములోరి దేవాలయం వద్దనుండి శివాలయం వరకు తీసుకరావడానికి కట్టెల కోలన్న కార్యక్రమంతో భక్తులను అలరించేలా చేసిన టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతీ నాయుడు మరియు వారి కుటుంబ సభ్యులకు మరియు శింగనమల మత్స్యకార కమిటి కుటుంబ సభ్యులకు శింగనమల గ్రామ,మండల ప్రజలకు ఆ శివపార్వతుల అశీస్సులు ఎళ్ళవేళలా వుండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు వారు తెలియజేశారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆలూడీ గ్రామంలో సోమవారం సాయంత్రం శ్రీకృష్ణదేవరాయల జయంతి బలిజ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ప్రజా సంక్షేమ పాలన సాగించిన మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు అని రావు డి బలిజ సంఘం అధ్యక్షుడు మాస్టర్ నరసింహారాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు భాను ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయల పాలన గురించి వివరించారు. దేశభాషలందు తెలుగు లెస్స అని మన మాతృభాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు అని కీర్తించారు. దేశంలోనే రత్నాలు రాసులుగా పోసి అమ్మినటువంటి ఘన చరిత్ర కేవలం శ్రీకృష్ణదేవరాయల వారికే దక్కింది. అంతే కాకుండా చెరువులు, కుంటలను తవ్వించడం, గొలుసు కట్ట కాల్వల నిర్మాణం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించి దక్షిణ భారత దేశంలో కరువు లేకుండా చేసిన గొప్ప రాజు కృష్ణదేవరాయలు అని కొనియాడారు. ఆయన కాలం నాటి దేవాలయాలు, పురాతన కట్టడాలు నేటికీ చెక్కుచెదరకుండా ఉన్న దేవాలయాలు. కనుకనే నేటికీ గొప్ప పరిపాలనాధక్షుడిగా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు . శ్రీకృష్ణదేవరాయలు చరిత్ర అమోఘమని ఆయన ఎంతోమందికి ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో రావుడీ బలిజ సంఘం అధ్యక్షుడు మాస్టర్ నరసింహారాజు, జనసేన పార్టీ అధ్యక్షులు భాను ప్రకాష్ , బలిజ సంఘ నాయకులు ఈశ్వర, కృష్ణప్ప, నవీన్, ఉమేష్ ,మంజునాథ్, ఆర్మీ ఉమేష్,డీలర్ మంజునాథ్,రాజన్న , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.











# "ఖర్మా"సుపత్రి

## రోగుల తరలింపు అత్యంత బాధాకరం
## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దారుణం
## పట్టించుకోని అధికార యంత్రాంగం
## రోగులు వారి సహాయకులకు తప్పని తిప్పలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో రోగుల బాధలకు సంబంధించి ఖర్మాసుపత్రి గా మారింది. ఆయా వార్డులకు తరలించాలంటే రోగుల సహాయకులే దిక్కుగా మారిన పరిస్థితి నెలకొంది. వైద్యం అందాలంటే ఇలాంటి బాధలు తప్పవనే ధోరణితో అక్కడికి వచ్చే రోగులు వారి సహాయకులు అవస్థలు పడే పరిస్థితి నెలకొంది. అధికారులు మారుతున్నారే తప్ప వారిలో ఎలాంటి చలనం లేక రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇలాంటి పరిస్థితి నెలకొని ఉండడం పై సర్వత్రా విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కేవలం మాటలకు మాత్రమే పరిమితమవుతున్న అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో ఏమాత్రం పర్యటనలు చేయకపోవడం కిందిస్థాయి ఉద్యోగులపై తమ పట్టును పూర్తిగా కోల్పోవడంతో వారి ఇష్టానుసారమైన విధుల నేపథ్యంలో దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. విధులు నిర్వర్తించడంలో తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్న వారిపట్ల వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. ఇప్పటికైనా అధికారులు తగిన చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.























## భక్తాదులకు అనుగుణంగా బస్సులు నడిపిన కదిరి డిపో మేనేజర్

**కదిరి, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎన్ పి కుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను వద్ద జరిగిన మూడు రోజుల ఉత్సవాలకు కదిరి నుండి ఇతర డిపోల నుండి 30 అదనపు బస్సులతో భక్తాదులకు ఎలాంటి రవాణా అసౌకర్యము లేకుండా బస్సులు నడిపారు. మహిళల కు స్త్రీ శక్తి పథకం ను అమలుచేయించిన కదిరి డిపో ఇన్-చార్జి డిపో మేనేజర్ డి. రామకృష్ణకు ఆలయ కార్య నిర్వాహకులు వెంకటనారాయణ, జోగేంద్ర ఆలయం లో దుశ్శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఉత్సవాలను జయప్రదం చేయించుటకు సహకరించిన కదిరి డిపో ఆర్టీసీ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. డిపో మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ తమ సిబ్బంది ప్రత్యేక కృషితోనే ఈ ఉత్సవాల్లో భక్తులకు మెరుగైన రవాణా సేవలందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఉత్తన్న, సిబ్బంది ప్రభాకర్ రెడ్డి, కొండారెడ్డి ఉన్నారు.

# హలో ఉద్యోగి చలో విజయవాడ

### సమస్యల పరిష్కారానికి కదలిరండి. ఎస్టియు పిలుపు

**కుందుర్పి (మేజర్ న్యూస్):** ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ప్రతి ఉద్యోగి కదిలిరావాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియు) రాష్ట్ర సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్టీ ఆధ్వర్యంలో ఈనెల 25న విజయవాడలో తలపెట్టిన ఉపాధ్యాయ,ఉద్యోగుల ఆందోళన కార్యక్రమానికి ఉపాధ్యాయు,ఉద్యోగులందరూ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనర్లకు ఇచ్చిన్న ఏహామీని అమలు చేయలేదని,నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయిం పులను తప్పుపట్టారు. 12వ పిఆర్సైఆర్ పెండింగ్ డీఏల ఆర్థిక బకాయిలు 34000 కోట్ల చెల్లింపులు ఊసేలేదని సిపిఎస్ విధానం రద్దుపై పల్కవే లేదన్నారు. సమస్యల పరిష్కారంవిభాగంగామొదటి విడతలో మండల స్థాయిలో, రెండవ విడతలో జిల్లా స్థాయిలో కలెక్టర్ల కార్యాలయల ముందు ఆందోళన నిర్వహించిన ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లు తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా విజయవాడ లో పెద్ద ఎత్తున నిర్వహించచే ఆందోళన కార్యక్రమానికి అధికసంఖ్యలో తరలి రావాలన్నారు. విజయవాడ వీధులు దద్దరిల్లేలా గర్జిద్ధాం ప్రభుత్వని నిలదీదాం అన్నారు. ఈకార్యక్ర మంలో యస్టీయు మండల అధ్యక్ష కార్యదర్శులు రేవణ్ణ, తిప్పేస్వామి, ఆర్థిక కార్యదర్శి మంజునాథ,జిల్లా ఉపాధ్యక్షు లు రాధాకృష్ణంరాజు,జిల్లా కార్యదర్శి జయరాములు, సుబ్బరామప్ప,శివలింగప్ప,నాగరాజు, హనుమంతప్ప, క్రిష్ణమూర్తి,మండలఉపాధ్యక్షులు మల్లికార్జున,శివకుమార్, గురుస్వామి,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# సహకార సంఘాలకు తాళం..

### సిబ్బంది సమ్మెతో స్తంభించిన సేవలు..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** వ్యవసాయ సహకార సంఘం పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని సహకార సంఘ ఉద్యోగులు సహకార సంఘాలకు తాళాలు వేశారు. సమస్యల పరిష్కారం కోసం గత నెల 27 నుంచి దసలవారీగా ఆందోళన చేపట్టిన ఉద్యోగులు, సోమవారం నుంచి జిల్లాలోని 54 సహకార సంఘాలకు తాళాలు వేసి విధులను బహిష్కరించారు. జీవో నెంబర్ 35 ను వెంటనే అమలుపరిచి ఉద్యోగులకు ప్రొసీడింగ్స్ ఇచ్చి డిఎల్ఎస్ఎఫ్ ఏర్పాటుతో జీతాలు చెల్లించాలని,




ఉద్యోగులకు ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు జరగలేదని, 2019, 2024 లకు సంబంధించి పెండింగ్లో ఉన్న వేతన సవరణలు చేసి మధ్యంతర అభివృద్ధి ఇవ్వాలని, 2019 తర్వాత సంఘాలలో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యూటీ సీలింగ్ విధించి రెండు లక్షల మాత్రమే చెల్లిస్తున్నారని, గ్రాట్యూటీ చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం చెల్లింపులు చేయాలని, సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు పదవి విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలనే డిమాండ్లతో జిల్లాలోని అన్ని సహకార సంఘాలకు సిబ్బంది తాళాలు వేసి విధులను బహిష్కరించారు. దీనితో జిల్లాలోని ఆయా సహకార సంఘాల పరిధిలో గల రైతులకు సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. మార్చి చివరి నాటికి రైతులు రుణాలను రెన్యువల్ చేయకుంటే 12 శాతం కంటే అధికంగా వడ్డీ వచ్చే అవకాశం ఉన్నందున, సహకార సిబ్బంది సమ్మె వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశముంది. జిల్లాలోని అన్ని సొసైటీలు మూతలు పడగా రైతులకు యూరియా కూడా అందే పరిస్థితి



కనిపించడం లేదు. ఈ విషయంపై అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ సొసైటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 35 ను విడుదల చేశారని, వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ జీవో అమలుకు నోచుకోలేదని, తిరిగి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఆయన తెచ్చిన జీవోను అమలు చేయనందున తాము విధులను బహిష్కరించి, కార్యాలయాలకు తాళం వేసి నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం త్వరగా పరిష్కరించకపోతే ఆందోళనలను ఉదృతం చేస్తామన్నారు.

## చేసిన పనులకు బిల్లులు ఇప్పించండి..

### జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్న కాంట్రాక్టర్లు..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకల సందర్భంగా ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి తో పాటు పరిసర ప్రాంతాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు మంజూరు చేయించాలని కాంట్రాక్టర్లు శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు విన్నవించుకున్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలువురు కాంట్రాక్టర్లు జాయింట్ కలెక్టర్ ను కలసి ఫిర్యాదును అందజేశారు. అధికారుల సూచన మేరకు గత ఏడాది నవంబర్ 23వ తేదీకి ముందు మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, మూడు నెలలు దాటిన అధికారులు చేసిన పనులకు బిల్లులు చెల్లించడంలో కనీసం ఏం బుక్ లు కూడా నమోదు చేయలేదని, కార్యాలయం చుట్టూ తిరిగి విసిగి వేసారి పోతున్నామన్నారు. లక్షలాది రూపాయలు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేశామని, చేసిన పనులకు బిల్లులు చేయాలని కార్యాలయం చుట్టూ తిరుగుతుంటే కార్యాలయంలో పనిచేసే జేఏవో శ్రీనివాసులు పనులకు సంబంధించి రికార్డులు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కార్యాలయానికి సరైన సమయానికి రాకపోవడమే కాకుండా, బిల్లులకు సంబంధించిన ప్రతులను సిద్ధం చేయాలని తాము కోరుతుంటే తమ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈ విషయంపై జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అక్కడే ఉన్న కమిషనర్ క్రాంతి కుమార్ ను ఈ విషయంపై ప్రశ్నించారు. బిల్లుల చెల్లింపులో కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించి కాంట్రాక్టర్లకు బిల్లులు అందజేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు. బిల్లులకు సంబంధించి రికార్డులు చేయని సంబంధిత అధికారికి మెమోలు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ కమిషనర్ ను ఆదేశించారు.



## వ్యవసాయ మార్కెట్ కు బండి కిష్టప్ప ఫ్రిడ్జ్ వితరణ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ ఉండాల హనుమంత రెడ్డి చేతుల మీదుగా కార్యాలయానికి రాయదుర్గం నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప సోమవారం ఫ్రిడ్జ్ వితరణగా అందజేశారు. మార్కెట్ యార్డ్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, ఉప కార్యదర్శి హేమంత్ కుమార్ సభ్యులతో కలిసి మార్కెట్ యార్డ్ చేర్మెన్ ఉండాల హనుమంత రెడ్డి కి బండి కిష్టప్ప పెళ్లి పత్రికను అందజేసి తన కుమారుడి వివాహానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, వాల్మీకి యూత్ సభ్యులు హరీష్ కుమార్, తిప్పేస్వామి, హనుమంతు, హేమంత్, తమ్మన్న, కోపరేటివ్ మాజీ స్టోర్ డీలర్ వడ్డే మారెప్ప, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ ఉపాధ్యక్షులు గొల్ల నాగరాజు, విశ్రాంతి ఉద్యోగి గొల్లగోపాల్, బంగారు విజ్జి, మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

